డిప్యూటీ మేయర్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆమెకు శాలువతో సత్కరించారు. అక్కడే ఉన్న పేద మహిళలను శాలువాలతో సన్మానించి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగ రాష్ట్ర నాయకులు మోతే శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శంకర్, నాను నాయక్, రాజ్ కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో నర్సింగ్ సూపరింటెండెంట్ కస్తూరి దేవిని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, డాక్టర్ ఆనంద్ చారి తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

పర్మిట్ లేకుండానే పరుగులు..!

- రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్న ఇతర రాష్ట్రాల క్యాబ్‌లు
- ప్రయివేటు క్యాబ్స్ సంస్థలతో అనుసంధానం
- ఉపాధి కోల్పోతున్న స్థానిక డ్రైవర్లు
- నియంత్రించడంలో ఆర్టీఏ విఫలం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇతర రాష్ట్రాలకు చెందిన క్యాబ్‌లు, ఇతర వాహనాలు నగరంలో యథేచ్ఛగా తిరుగుతున్నాయి. పర్మిట్‌లు తీసుకోకుండా మోటారు వాహన నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. సాధారణంగా ఇతర రాష్ట్రాలకు చెందిన రవాణా వాహనాలు హైదరాబాద్‌లో తిరిగేందుకు టెంపరరీ పర్మిట్‌లు తీసుకోవాలి. మొదట్లో ఇలాంటి పర్మిట్లు తీసుకుంటున్న వాహనదారులు ఇక్కడే తిష్టవేస్తున్నారు. కొంతమంది ఓలా, ఉబర్ క్యాబ్ కంపెనీల్లో నమోదై తిరుగుతున్నాయని, ఇతర పొరుగు రాష్ట్రాల వాహనాలకు అవకాశం ఇవ్వకూడదనే నిబంధనను ఆయా కంపెనీలు తుంగలో తొక్కుతున్నాయని తెలంగాణ ట్యాక్సీ అండ్ డ్రైవర్స్ జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదికాస్త గ్రేటర్ పరిధిలోని క్యాబ్‌లు, ఆటోల డ్రైవర్‌ల ఉపాధిపై ప్రభావం చూపిస్తోంది. కానీ ఇతర రాష్ట్రాల వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన రవాణాశాఖ పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో పొరుగు రాష్ట్రాల వాహనాలు అక్రమ రవాణా అడ్డూ అదుపు లేకుండా పోయింది. ప్రతీ మూడు నెలలకొకసారి క్రమం తప్పకుండా త్రైమాసిక పన్నులు చెల్లించి నిబంధనలకు అనుగుణంగా నడిపే బయటి వాహనాల అక్రమ రవాణాతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని పలువురు డ్రైవర్లు చెబుతున్నారు.

కరోనా కారణంగా గడిచిన మూడేండ్లుగా క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. గతంలో నగర రోడ్లపై ప్రతీరోజు సుమారు 80వేలకు పైగా క్యాబ్‌లు నడిచేవి. కోవిడ్ దెబ్బకు గ్రేటర్‌లోని ఐటీ కారిడార్‌లు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీ తదితర ప్రాంతాలతో పాటు పర్యాటక స్థలాలకు రవాణా సేవలు స్తంభించిపోయాయి. ఫలితంగా క్యాబ్‌లు, మ్యాక్సీ క్యాబ్‌లపై ఆధారపడిన వేలాది మంది ఆ రంగాన్ని వదులుకున్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో బయటి వాహనాలు నగరంలోకి ప్రవేశించడం, వాటిపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో స్థానిక డ్రైవర్లు ఆదాయం కోల్పోతున్నారు. ఓలా, ఉబర్ సంస్థలు ఇలాంటి వాహనాలకు ఇష్టారాజ్యంగా యాప్ ఆధారిత అనుమతులు ఇచ్చేస్తున్నాయి. అక్రమ రవాణాపై ఆర్టీఏ అధికారులు సైతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు సైతం 1.20లక్షలకుపైగా ఉండగా.. వీటిలో 10-15 వేల వరకు ఇతర జిల్లాల ఆటోలు నగరంలో యథేచ్ఛగా తిరుగుతున్నాయని ఆటో సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ నిబంధనల ప్రకారం గ్రేటర్‌లోని ఆర్టీఏ కేంద్రాల్లో నమోదైన ఆటోలు మాత్రమే తిరగాలి. కానీ బయటి ఆటోలు యథేచ్ఛగా తిరుగుతున్నా వాటిని అడ్డుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆటో డ్రైవర్ల జేఏసీ నాయకుడొకరు ఆరోపించారు.

గిరాకీల కోసం స్థానిక డ్రైవర్ల ఎదురుచూపులు

అసలే వేసవి సీజన్. ఈ సీజన్‌లో ఎండ తీవ్రతగా ఎక్కువగా ఉంటుంది. గిరాకీల కోసం చాలామంది తెలంగాణ మాక్స్, క్యాబ్స్, టాక్సీ వాహన డ్రైవర్లు ఎదురు చూస్తూంటారు, కానీ పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక వాహనాలు రాష్ట్రంలో ఓలా, ఉబర్, ఐటీలతో పాటు ట్రావెల్స్ కంపెనీలలో వ్యాపారం చేయడం ద్వారా స్థానిక డ్రైవర్లను కష్టాలకు గురిచేస్తున్నారని తెలంగాణ స్టేట్ ట్యాక్సీ అండ్ డ్రైవర్స్ జాక్ చైర్మెన్, కోచైర్మెన్ షేక్ సలావుద్దీన్, నగేష్ కుమార్, మహేందర్ రెడ్డి ఆరోపించారు. వాహనాలకు పన్నులు, బీమా కట్టి బుకింగ్‌ల్లేక తెలంగాణ టాక్సీ డ్రైవర్లు ఆగమవుతుంటే, పొరుగు రాష్ట్రాల వాహనాలు సరిహద్దు పన్ను కట్టకుండా, సరియైన వాహనాల పేపర్లు లేకుండా, ఆన్‌లైన్‌లో వాహనాలు అటాచ్ చేసి ఓలా, ఉబర్, ఐటీ, ట్రావెల్స్, సెల్ఫ్ కార్ల పేరుతో తెలంగాణలో వాహనాలు నడిపిస్తున్నారని, అంతేకాకుండా ట్రాఫిక్ వారు ఇచ్చే మై వెహికల్ ఈజ్ సేఫ్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే తిరుగుతున్నారని, అలాంటి వాహనాలను ఇటీవలే మేడ్చల్ జిల్లా ఆర్టీఏ అధికారులు సీజ్ చేశారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కిడ్నీ సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం

- నాన్ వెజ్, మద్యపానం, ధూమపానంకు దూరంగా ఉండాలి
- ప్రముఖ కిడ్నీ శస్త్ర వైద్య నిపుణులు డా.పూల. నవీన్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

గురువారం ప్రపంచ కిడ్నీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా హబ్సిగూడలో గల రిత్విక్ కిడ్నీ అండ్ ఆండ్రో కేర్ సెంటర్ కిడ్నీ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు, ఆ రంగంలో 15 సంవత్సరాల అనుభవం గల డా.పూల. నవీన్ కుమార్ కిడ్నీ పరమైన అనేక అంశాలపై నవతెలంగాణతో ముచ్చటించారు.



నవతెలంగాణ : కిడ్నీ దినోత్సవం ఉద్దేశం..?

డాక్టర్ నవీన్ కుమార్ : నానాటికి కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరగడంతో వారిలో అవగాహన కల్పించాలని ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ సంవత్సరం ఆరోగ్యక రమైన కిడ్నీ అనే నినాదంతో ముందుకు పోతాన్నారు.

నవతెలంగాణ : కిడ్నీ సమస్యలు ఎక్కువగా ఎందుకు ఉత్పన్నం అవుతున్నాయి.?

నవీన్ కుమార్ : ప్రధానంగా షుగర్, బీపీ వలన ఈ కిడ్నీ సమస్యలు వస్తున్నాయి. దాని అవగాహన ,నివారణ లో బాగంగా కిడ్నీ దినోత్సవం జరుపుకుంటున్నారు.

నవతెలంగాణ : కిడ్నీలు దెబ్బతిన టానికి ప్రధాన కారణాలు ?

నవీన్ కుమార్ : బీపీ,షుగర్ లు నియంత్రణలో లేక పోవడంతో పాటుగా కిడ్నీ లో రాళ్లు రావడం వాటిని ఆశ్రద్ధ చేయడం వల్ల కిడ్నీలో ఇన్ఫెక్షన్ రావడంతో కిడ్నీ సంబంధించిన సమస్యలు వస్తాయి. ఇక పెద్ద వయస్సులో ఉన్న వారికి " ప్రొటెస్ట్ గ్రంథి " పెరగడం వలన దానిని నుండి వచ్చే కిడ్నీ ఇన్ఫెక్షన్స్ వలన కూడా కిడ్నీ సమస్యలు వస్తాయి.ఫ్లోరైడ్, క్యాడ్మియం,సిలికా,లాంటి భార లోహాలు కలసి భూగర్భజల వినియెగం,ఎక్కువ సమయం నీరు తాగక పోవడం, వడదెబ్బ లాంటివి కిడ్నీ వ్యాధులకు దారి తీస్తాయి.యువత లో కూడా కిడ్నీ సమస్యలు తలెతున్నాయి.

నవతెలంగాణ : ఆరోగ్యవంతమైన కిడ్నీ కోసం ముందస్తుగా ఎలాంటి జీవనశైలి ఉండాలి ?

నవీన్ కుమార్ : నిత్యం క్రమం తప్పకుండ వ్యాయామం తో పాటుగా ఆహారపు అలవాట్లు మంచిగా ఉండాలి మద్యపానం, దూమపానం, మాంసాహారానికి కొంత వరకు దూరంగా ఉండాలి.కనీసం రోజుకు 3 నుండి 4 లిటర్స్ నీటిని తాగాలి.

నవతెలంగాణ : మనం తీసుకునే ఆహారంతో కిడ్నీ సమస్యలు ఎంత వరకు వస్తున్నాయి ?

నవీన్ కుమార్ : నేడు మనం తీసుకునే ఆహారం, పండ్లు, కూరగాయలు అన్ని కూడా మోతాదుకు మించి రసాయనిక మందులు వలన కూడా ఈ సమస్యలు మరింత గా వస్తున్నాయి.

నవతెలంగాణ : కిడ్నీ రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏంటి ?

నవీన్ కుమార్ : వీరిలో కొంతమందికి డయాలసిస్ పలు మార్లు రావడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా కొందరు వారి వారి ఆరోగ్య పరిస్థితి పట్టి డయాలసిస్ రావడం, ఇక కిడ్నీ లు మార్పిడిల సంఖ్య మరింతగా పెరిగింది ఇక ఈ వేసవికాలంలో పెరుగుతున్న ఎండలు దృష్టి లో ఉంచుకొని వాటర్ ఎక్కువుగా తాగితే కిడ్నీ ల్లో రాళ్లు తయారీ కాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకే ముందస్తుగా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలి, లేదంటే అనారోగ్య పరమైన ఇబ్బందులు ఎదురవ్వడం తప్పదు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు సంబంధించిన కాంట్రాక్టర్లు దృష్టి సారించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం కాచిగూడ డివిజన్ పరిధిలోని కుద్బిగూడలో రూ. 15 లక్షలతో వేయనున్న మంచి నీటి పైప్ లైన్ రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలలో, గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అభివద్ధి పనులు జరుగుతు న్నాయని తమ ప్రభుత్వంలో ప్రజా సమస్యలకు తాత్కాలికంగా కాకుండా, దశల వారీగా శాశ్వత ప్రతిపాదికపైన పరిష్కారాలు అందిస్తున్నట్టు తెలిపారు. కుద్బిగూడలో ప్రారంభించిన ఈ పైప్ లైన్‌లు పూర్తి అవడంతో ప్రజలకు పరిశుద్ధమైన మంచి నీరు లభించడంతో పాటుగా, కలుషిత మంచి నీటి సమస్య డ్రయినేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అలాగే బస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా మంచి నీరు, డ్రయినేజీ పైప్ లైన్ పనుల్లో నాణ్యత లోపం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, బబ్లు, అంటో, రాకేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ డివిజన్‌లో గంగపుత్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో మహిళలకు కుట్టు శిక్షణా సెంటర్ ప్రారంభమైంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ జనని పాల్గొని కుట్టు మిషన్లను ఉచితంగా ఈ సెంటర్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీ భాయి పూలే కుట్టు సెంటర్ పేరుతో ఇక్కడి మహిళా సంఘం ద్వారా ప్రారంభ మవుతున్న ఈ కుట్టు సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యూనియన్ బ్యాంక్ కూడా మహిళా సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. డిప్యూటీ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, యూనియన్ బ్యాంక్ ఇకముందు కూడా కుట్టు నేర్చుకున్న మహిళలకు లోన్లు ఇచ్చి స్వంత మిషన్లు కొనుక్కొనేందుకు సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రోహిణి మాట్లాడుతూ.. మహిళలు తమ స్వయం కషితో జీవనం సాగించేందుకు యూనియన్ బ్యాంక్ ఇటువంటి పలు కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కె.నాగలక్ష్మీ ఏ పద్మ లక్ష్మి,ప్రవళిక,పుష్ప తదితర మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు



నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అందుకు ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు పోలీసు సిబ్బందితో అవగాహన కల్పించాలని ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. ఈ మేరకు గురువారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ వారితో పాటు , బేగంపేట టిటిఐ సిబ్బంది వెంకటప్రసాద్ ,నరసింహులు ఆధ్వర్యంలో ఎయిర్టెల్ హెడ్ ఆఫీస్ సిబ్బందితో వారు రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నిర్వహించారు. స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్, ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రణలు చేస్తారు వాటి గురించి చూపిం చారు. ముఖ్యంగా యువత సెల్‌ఫోన్ డ్రైవ్ చేస్తూ, రాంగ్ రూట్ పోవడం వల్ల యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయని.. దాని వల్ల వారి అమూల్య మైన ప్రాణాలు పోగొట్టుకోని వారి కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయని చెప్పారు. అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని.. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి అని సూచించారు. ఇతరుల రక్షణకు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది ఎయిర్‌టెల్ ఆఫీస్ సిబ్బందితో జరిగింది. చిన్న చిన్న సమ స్యల కు కూడా భయపడి, ప్రాణలు తీసుకొవద్దని, ధైర్యంగా సమస్యలను ఎదురు కోవాలని ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణమ్మ కళాశాలలో మహిళ నాయకులతో సమావేశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఉమెన్ ఇన్ లీడర్‌షిప్ కాన్క్లేవ్ రూపంలో హైదరాబాద్‌లోని జి నారాయ ణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్‌లో 182 మంది మహిళా నాయకులు, లింగ న్యాయవాదులతో అతిపెద్ద సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ చైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జి శ్రీవిద్యా రెడ్డి మహిళా సదస్సు సమ్మేళనానికి విశేష కృషి చేశారు. ఈ సదస్సులో ఆర్ట్, బిజినెస్, పాలసీ,టెక్ అకాడెమియా నాయకులు పాల్గొన్నారు.

ఈ సమ్మేళనాన్ని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ప్యానెల్ చర్చల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ (ఐఏఎస్), యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హరిచందన దాసరి (ఐఏఎస్) పాల్గొన్నారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ సుమతి బడుగుల (ఐపీఎస్), బ్యూరోక్రాట్ల నుంచి దీపక్ తివారీ (ఐఏఎస్)కళల నుంచి, మిస్ ఇండియా 2021 మానస వారణాసి, నటీనటులు మహేశ్వరి కొండపర్తి ప్రదీప్,డిజైనర్ వరుణ్ చక్కిలం, పూజిత కృష్ణ - ఇండియన్ క్లాసికల్ డ్యాన్సర్, శ్రేయా చిలక్ - సంగీత విద్వాంసుడు, ఫోటోగ్రాఫర్ గాయ త్రి రెడ్డి, సందీప్ మొలుగు, మేకప్ ఆర్టిస్ట్, గిరిజన చెరియాల్ ఆర్టిస్ట్ పసుల హాజరై ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. కాన్క్లేవ్ చైర్‌పర్సన్ శ్రీవిద్యా రెడ్డి మాట్లాడుతూ... "మహిళా నాయకులు తమ స్ఫూర్తిదా యకమైన ప్రయాణాలు,విజయాలు వైఫల్యాలను పంచుకో వడానికి మన యువ తరాలను, ముఖ్యంగా అమ్మాయిలను తమను తాము నమ్ముకునేలా ప్రేరేపించడానికి ఒక వేదిక అవసరమని మేము గుర్తించాము' అన్నారు.

'65కి పైగా ఈవెంట్‌లను నిర్వహించి, 110 ప్లస్ మంది మహిళా నాయకులు, 1034 మంది ప్రతినిధులను ఆకర్షించి, 60 ప్లస్ లింగ వాదులను సంపాదించి, 48 సంస్థలతో భాగస్వామ్యమైన ఈ అద్భుతమైన సమ్మేళనాన్ని రూపొందించడానికి ఇది మాకు స్ఫూర్తినిచ్చింది. గత రెండు నెలలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో మా విద్యార్థి సంఘం కీలకపాత్ర పోషిస్తోంది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి బృహత్తర కార్యక్రమం యువతులచే నడపబడటం హర్షణీయం' అని తెలిపారు.

'ఈ చైతన్యవంతమైన యువత కోసం మరిన్ని అవకాశాలను సృష్టించాలనే మా సంకల్పానికి ఇది మరింత బలం చేకూర్చింది. మేము దీన్ని కొనసాగిస్తాము. నాయకత్వంలో సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, భవిష్యత్ తరాల మహిళా నాయకులకు స్ఫూర్తినిచ్చేందుకు అనేక మంది మహిళా నాయకులు, లింగ న్యాయవాదులు మా లక్ష్యంలో చేరారు. మా దార్శనికతను విశ్వసించినందుకు మా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిజి లార్సన్ - కీనోట్ స్పీకర్ మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయెల్ (ఐపీఎస్) సహా వక్తలందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని వివరించారు.





నేడు చలో ఇందిరా పార్క్ జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఓయూ

యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతన చట్టం జీవో నెంబర్ 60ను అమలు చేయాలని తెలంగాణ యూనివర్సిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ శుక్రవారం(నేడు) నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు,కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఓయూలో ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ , అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ. తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు దాదాపు 30 సంవత్సరాల నుంచి పనిచేస్తూ, కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీతో పాటు అన్ని యూనివర్సిటీలలో సుప్రీం కోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనాల చట్టం జీఓ నెంబర్ 60ను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని,రిటైర్మెంట్ అయిన వారికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రాట్యుటీ బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని అన్నారు. యూనివర్సిటీలను, అందులో పనిచేసే కార్మికులను కాపాడుకోవాలనుకుంటే , నియంతృత్వ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్,ప్రధాన కార్యదర్శి సీతారాం,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు,సహాయ కార్యదర్శి ,అనసూయ ,శివ లు పాల్గొన్నారు.

సెక్షన్ 12(1) (సీ) ని వెంటనే అమలు చేయాలి

- డెమొక్రటిక్ సంఘం సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మచారి చైతన్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

తెలంగాణలో విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సీ)ని వెంటనే అమలు చేయాలి అని డెమొక్రటిక్ సంఘం సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మచారి చైతన్య డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ సంఘం, సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో డెమొక్రటిక్ సంఘం అధ్యక్షులు సన్యాసి బ్రహ్మచారి చైతన్య హాజరై మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం 6 నుంచి 14 ఏండ్ల మధ్య వయసు గల పిల్లలకు ప్రాథమిక విద్యా హక్కు ఉందన్నారు. ఈ ప్రాథమిక హక్కు మద్దతుగా ఉచిత , నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009లో పార్లమెంట్‌లో ఆమోదం పొందింది అని తెలిపారు. సెక్షన్ 12(1)(సి)ప్రకారం రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలు బలహీనమైన, వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు ప్రవేశస్థాయి తరగతులు చేర్చుకోవడం ప్రాథమిక చదువు పూర్తి అయ్యేవరకు ఉచిత విద్యను అందించడం తప్పనిసరి అన్నారు. కనీసం 25 శాతం వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సీపీసీఆర్) ప్రకారం ఆర్టీఏ చట్టంలోని సెక్షన్ ద్వారా అందరికీ సమ్మేళిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా మాత్రమే సమానత్వం సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం విలువలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ చట్టం 2010 నుంచి అమలులోకి వచ్చినప్పటికీ ఈ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం అసమర్థత వలన అమలు చేయకపోవడంతో బడుగు బలహీనమైన వెనుకబడిన సమూహాలకు చెందిన దాదాపు పది లక్షలకు పైగా పిల్లలు ప్రాథమిక హక్కులను ఉల్లంగించబడుతున్నాయన్నారు ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 .21 ఉల్లంఘనకు దారితీ స్తుందని తెలిపారు. భారతదేశంలో జరుగుతున్న అతిపెద్ద అన్యాయం ఏంటంటే పిల్లలకు నాణ్యమైన విద్యను పొంద డం అందించడంలో ప్రభుత్వాలు విఫలం అవడం అని తెలిపారు. విద్య హక్కులను సెక్షన్ 12(1) (సీ) ప్రతి బిడ్డకు సమాన అవకాశాన్ని కల్పిస్తుంది భారతదేశంలో మనకు నిజ మైన సమానత్వం ఉంటుందని నిర్ధారిస్తుందని తెలిపారు. విద్య హక్కు చట్టం సెక్షన్ 12(1)(సి)ని వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

గాజుల మధులతకు మహిళా శిరోమణి జాతీయ పురస్కారం



నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే సంస్థ ఆధ్వర్యంలో గురువారం బాగ్ లింగంపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహిత్య విద్య సేవా రంగాలలో విశేష సేవలకు గాను ప్రముఖ కవి రచయిత ఉపాధ్యాయురాలు గాజుల మధులతకు మహిళా శిరోమణి జాతీయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ రెట్టింపు ఉత్సాహంతో సాహిత్య రంగంలో మరిన్ని సేవలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నందా, సావిత్రిబాయి పూలే సంస్థ చైర్మెన్ మీనుగా గోపి ,తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు ప్రారంభం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయం ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా "డిజిటల్ ఇన్నోవేషన్ , టెక్నాలజీ లో లింగ సమానత్వం" గురుంచి రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వి హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీప్తి రావు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ.. మహిళలకూ మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మన దేశం లో తయారైన వస్తువులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసినప్పుడే విజయం సాధించినట్టు అవుతుందన్నారు. గౌరవ అతిథిగా ముస్లిం రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వనర్,అస్సాం స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్" శాలిని అలీ" పాల్గొని మహిళా సాధికారత అన్ని రంగాలలో రావలసిన అవసరాన్ని గురుంచి చెప్పారు. ప్రత్యేక అతిథిగా హైదరాబాద్ అర్. బి. ఐ. డిప్యూటీ జనరల్ "శైలజ రాణి" పాల్గొన్నారు. అలాగే మహిళా విశ్వ విద్యాలయ వైస్ చా న్సలర్ ఆచార్య విజ్జులతా , ఉమెన్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయలక్ష్మి .అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసంగ కర్తలుగా ఆర్బీఐ మేనేజర్ కె.అజయ్ మణికంఠ, ఆర్బీఐ అసిస్టెంట్ మనేజర్ శివానిశేఖర్ సింగ్ , ద్రుమంతరు కన్సల్టేషన్ డైరెక్టర్ చేతనా జెన్‌టీ సీఎం ఏసీ ఫైనాన్స్ డైరెక్టర్ జ్యోత్స్న లు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు.

సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం

- అంతర్జాతీయ సదస్సులో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్



నవతెలంగాణ-హైదరాబాద్

భావితరాల సుస్థిర మనుగడ కోసం ప్రతిమనిషికీ పర్యా వరణ స్పృహ ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ఎరుకతో, జీవ వైవిధ్యాన్ని సంరక్షిస్తూ మనుషులు తమ జీవన శైలిని తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం నిర్వహిస్తున్న 'తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం' రెండు రోజుల అంతర్జా తీయ సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లా డుతూ.. మన పిల్లల కోసం ఎన్ని ఆస్తులు కూడ బెట్టాం అన్నది ముఖ్యం కాదు, వారు ఆరోగ్యకరంగా జీవించేందుకు నివాసయోగ్యమైన వాతావరణం కల్పిస్తు న్నామా లేదా అన్నది ప్రధానమన్నారు. ఈ రకమైన దార్శ నిక దృష్టితోనే రాష్ట్రంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33% పెంచడానికి సీఎం కేసీఆర్ 2015లో తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని సంకల్పించారని అన్నారు. 230 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని ఏడేండ్లలోనే సాధించి ఇవ్వాళ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 2021 అటవీ సర్వే నివేదిక ప్రకారం గడచిన రెండు సంవత్సరాలలో దేశంలో అటవీ ప్రాంతం, పచ్చదనం పెంపు పెరిగిందని, దీనిలో రాష్ట్ర భాగస్వామ్యం గణనీయమని అన్నారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఏకైక నగరంగా, ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) నుంచి గుర్తింపు పొందిందన్నారు. అజామ్ హాల్, గ్రంథాలయానికి త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. ఈ కళా శాలకు తొలిసారిగా వస్తున్నానని, డిగ్రీ అడ్మిషన్లలో సిటీ కళాశాల రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు, ఇలాంటి అపురూప కట్టడాలను కాపాడు కోవలసిన అవసరం ఉందన్నారు.రబీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగిం చిన అజామ్ హాల్, గొప్ప పుస్తక సంపద కలిగిన గ్రంథాలయం అన్నారు. ఈ సంపద పురా వారసత్వ వైభవాన్ని సంతరించుకోవ టానికి అవసరమైన అన్నీ చర్యలు సత్వరమే చేపడతామన్నారు.

సభలో మరో గౌరవ అతిథిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధనా సంస్థ డైరెక్టర్ జనరల్ వాణీ ప్రసాద్ మాట్లాడుతూ..మనిషి దురాశకు, విచ్చలవిడితనానికి మరో నాలుగు భూగోళాలైనా సరిపోవని అన్నారు. కేంద్రం ప్రభుత్వం 'పర్యావరణం కోసం జీవన శైలి' అనే నినాదం తీసుకువచ్చిందన్నారు. డాక్టర్.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యాన్ని విశ్లేషించారు. పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణ ప్రపంచానికి చెట్టు అమ్మ వంటిదన్నారు. డాక్టర్.నాగసూరి వేణుగోపాల్ కీలకోపన్యాసం చేశారు. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బజాజ్ సుల్తానా అధ్యక్షత వహించారు. సదస్సు సంచాలకులు డాక్టర్.కోయి కోటేశ్వర రావు, డాక్టర్.జె.నీరజ సదస్సు సమన్వయం చేయగా సాంకేతిక సదస్సులలో ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజు, అంబటి వెంకన్న, భారతదేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, కొలక లూరి ఆశా జ్యోతి, సూర్యా ధనంజయ్, సాగి కమలాకర శర్మ, డాక్టర్. లక్ష్మణ్ చక్రవర్తి, డాక్టర్.సీతారాం, డాక్టర్.ఎస్.రఘు, డాక్టర్. మట్టా సంపత్ కుమార్ రెడ్డి, దోరవేటి, కస్తూరి మురళీకృష్ణ, ప్రతాప్ కుమార్ తదితరులు సాహిత్యంలోని వివిధ ప్రక్రియ లలో పర్యావరణ చైతన్యం గురించి పత్ర సమర్పణ చేశారు.

సామాజిక సేవలో యూనియన్ బ్యాంక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక సేవలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు బ్యాంకు సికింద్రాబాద్ డీజీఎం జనని పేర్కొ న్నారు. అడ్డగుట్ట, గవర్నమెంట్ ప్రయిమరీ స్కూలులో పిల్లల సౌకర్యార్థం రూ.1.5 లక్షల వ్యయంతో ఫ్యాన్లు, మైక్‌సెట్, ట్యూబ్‌లైట్లు, హులాహుప్ రింగులు విరాళంగా అందజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో యూనియన్ బ్యాంకు ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు జనని తెలిపారు. డిప్యూటీ రీజనల్ హెడ్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా స్కూలుకు పై వస్తువులను అందచేసినట్టు చెప్పారు. స్కూలుకు పిల్లలు క్రమం తప్పకుండా హాజరయ్యేలా టీచర్లు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చీఫ్ జనరల్ మేనేజర్ చారి, సీనియర్ మేనేజర్ రోహిణి, మేనేజర్ నాగవేణి, అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. స్కూల్ ఇన్‌చార్జి పద్మావతి, టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుత్బుల్లాపూర్
శుక్రవారం 10 మార్చి 2023

మనం సైతం ఫౌండేషన్‌కు ఎల్లప్పుడు తోడుగా ఉంటాను

గొట్టిముక్కల పాండురంగారావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి



తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఛైర్మెన్ గొట్టిముక్కల పాండురంగరావు, అంధుల సహాయార్థం మనం సైతం ఫౌండేషన్‌కి వ్యవస్థాపకుడు ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు కాదంబరి కిరణ్‌కు 30వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పాండురంగరావు మాట్లాడుతూ, మిత్రుడు కాదంబరి కిరణ్ మనం సైతం ఫౌండేషన్ స్థాపించి సేవలు అందించడం అభినందనీయమని, ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

కాదంబరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కిరణ్ మాట్లాడుతూ, గొట్టిముక్కల పాండు మా యొక్క ఫౌండేషన్ ద్వారా అంధుల కొరకు 30వేల రూపాయలు సహాయం చేయడం చాలా సంతోషకరం అని అన్నారు.

నవీన్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

నవతెలంగాణ - కూకట్‌పల్లి3

తెలంగాణ శాసనమండలి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీగా నామినేషన్ వేయనున్న సందర్భంగా కుర్మయ్యగారి నవీన్‌రావును ఆయన నివాసంలో, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, నియోజక వర్గం కార్పొరేటర్లతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



అధ్వానంగా మేడ్చల్ ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ

- రిఫర్ చేసిన కేసుల్లో అన్నీ నార్మల్ డెలివరీలే
- ఇటీవల గర్భిణీ చికిత్స నిమిత్తం వైద్యున్ని నిలదీసిన మీడియా
- 24/7 వైద్య సేవలు ఉత్త ముచ్చటేనా..?

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల సకాలంలో వైద్యం రోగులకు అందక ఎదురవుతున్న ఇక్కట్ల గురించి పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతుంది. గతంలో అనేక సందర్భాల్లో సీహెచ్‌సీ ఆస్పత్రికి ప్రసవం కోసం పదుల సంఖ్యలో మహిళలను 108 అత్యవసర వాహనం ద్వారా మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రి వైద్యులు ఏదో ఒక సాకు చూపి నగరంలోని ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం రెఫర్ చేసిన సంఘటనలు అనేకమున్నాయి. ఇదిలా ఉంటే రెఫర్ చేసిన కేసులు నగరానికి తీసుకువెళ్తుంటే మార్గమధ్యంలోనే సుఖప్రసవాలు జరిగిన సంఘటనలు అనేకం. ఇదే విషయమై పలుమార్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లగా, సదరు వైద్యులను, కిందిస్థాయి స్టాఫ్ నర్స్, నర్సులను హెచ్చరించారు. ఇదిలా ఉంటే గత బుధవారం రాత్రి బాలమణి అనే గర్భిణీ స్త్రీ చికిత్స నిమిత్తం సదరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా, గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు సదరు ఆసుపత్రికి వెళ్లి ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా ఎందుకు రెఫర్ చేశారని డ్యూటీలో ఉన్న డాక్టర్‌ను వీడియో చిత్రీకరిస్తూ ప్రశ్నించగా వీడియో ఫోటోలు తీయొద్దని కెమెరాకు చేయి అడ్డం పెట్టగా, నేను వీడియో తీయడం మీరు ఆపలేరని మాకు వీడియో తీసే హక్కు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందని సమాధానం ఇచ్చారు. ఎంతోమంది నిరుపేద రోగులు రాత్రి సమయంలో మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అక్కడి వైద్యులు వారికి ఏమీ చూడకుండా గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని తెలుపడం సిగ్గుచేటు అన్నారు. నెలనెలా లక్షల జీతాలు చేసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు అనేకం వినిపిస్తున్నాయి.



24/7 వైద్య సేవలు ఉత్త ముచ్చటే

ఎర్రం ప్రవీణ్ యాదవ్



ప్రజలకు ఏదైనా రోగమొస్తే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆరోగ్య కేంద్రాలే దిక్కు. ఈ దవాఖానలు 24 గంటలు ట్రీట్మెంట్ చెయ్యాలె. కానీ అది ఉత్త ముచ్చట గానే మిగుల్తుంది. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో సరిపోనూ డాక్టర్లు, సిబ్బంది ఉండి వైద్యం సరిగ్గా అందుతలేదు. రోగులు ఫుల్లుగా వస్తున్నా వైద్యం చేసేటోళ్లు లేక తిరిగి వెనుకకు పోయే పరిస్థితి ఉంది.రాత్రి వేళ ఎవరికన్న ఏదన్న ఆపద వస్తే అంతే సంగతులు. చాలా చోట్ల రాత్రి ట్రీట్మెంట్ అందుతలేదు. మొత్తానికి పేదోళ్లకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఓ దిక్కు ఎండలు మండుతుంటే ఆస్పత్రుల్ల మంచినీళ్లు ఉంటలేవు.

ఆధారం లేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

- కూకట్‌పల్లి బుర్జు కబ్జా చేసి దారి మూసేసిన బీజేపీ నాయకులు
- ఆరోపణలకు గట్టిగా జవాబిచ్చిన డివిజన్ అధ్యక్షుడు సంతోష్, జీ.ఎస్.ప్రభాకర్
- ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కిన కూకట్‌పల్లి రాజకీయాలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

గత ఆదివారం రోజున కూకట్‌పల్లి కమాన్ (బుర్జు)ను కబ్జా చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించడంతో, దానికి కౌంటర్‌గా కబ్జాలకు పునాదే ఎమ్మెల్యే అంటూ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ప్రత్యారోపణలు చేయడంతో కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కూకట్‌పల్లి బీజేపీ నాయకుల తీరు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుగా ఉందంటూ, కనీసం వార్డు సభ్యులుగా కూడా గెలవని వారు, రెండు సార్లు పోటీ చేసినప్పటికీ డిపాజిట్ సైతం దక్కని కాంతారావు మా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. అధికార పార్టీపై ప్రెస్ మీట్ పెట్టి కబ్జాలు అక్రమ నిర్మాణాలు అంటూ ఆధారం లేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ప్రెస్‌మీట్ పేరుతో కూర్చున్న నలుగురిలో ముగ్గురి బాగోతాలు కూకట్‌పల్లి ప్రజలకు ఎప్పుడో తెలుసు, అందులో మచ్చుకు కొన్ని ఉదాహరణలు వెల్లడించారు. మేము మా ఎమ్మెల్యే ఏ మతానికి, కులానికి వ్యతిరేకం కాదు. వినాయక చవితి పూజలు, నవరాత్రులు ముగిసిన తరవాత కమాన్ దారిని వదిలితే వాహనాలు రాకపోకలు సాగించే వీలు ఉన్నప్పటికీ కావాలని పూజలు ప్రార్థనలు లేని సమయంలో కూడా రోడ్డును మూసివేసిన విషయం నిజం కాదా. దీనినీ మీ బాషలో ఏమంటరో తెలియదు కానీ కూకట్పల్లి ప్రజలు మాత్రం బీజేపీ వాళ్ళు రోడ్డు కబ్జా చేశారనే అంటున్నారనీ అన్నారు. మీరూ మీ తీరును ప్రజలు గమనిస్తున్నారనీ మీకు తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పటం ఖాయం అంటూ. గొంగట్లో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా మీ తీరు ఉందని ప్రజలే మిమ్మల్ని చూసీ నవ్వుకుంటున్నారనే విషయం గుర్తిస్తే మీకే మంచిదనీ సలహా ఇచ్చారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రశాంతి, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసన్న మర్యాద పూర్వకంగా కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ వారిని శాలువాతో సత్కరించి, మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

-నవతెలంగాణ-దుండిగల్

కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి : ఎన్.శ్రీనివాస్

నవతెలంగాణ-శామీర్‌పేట

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు (నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి) నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శామీర్ పేట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సత్యనారాయణకు, ఎండీపీఓ వాణి గరుదాస్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో ఉన్న గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు నవంబర్ నుండి జీతాలు ఇవ్వడం లేదని, జీతాలు లేకుండా కార్మికులు ఎలా బ్రతకాలి అని ఆయన ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతం ఇవ్వాలని, లేనిపక్షంలో 13వ తారీకున కలెక్టరేట్‌ను ముట్టడి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత కార్మికులపై వివక్షత చూపిస్తున్నామని చెప్పారు. వెంటనే వివక్షత అరికట్టాలని కార్మికులకు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, అధికారులందరూ, జీతాలు వస్తున్నాయి కానీ దళితులైన గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని అసెంబ్లీలో చెప్పిన పద్ధతిలో పీఆర్సీ 30% ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికుల ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 13వ తారీఖున జరుగుతున్న కలెక్టరేట్ ముట్టడిను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప యాదగిరి, ఆరోగ్యం, బి.లక్ష్మయ్య, లింగయ్య, ముత్యాలు, రేణుక, లక్ష్మి, నవనీత, దాదాపు కార్మికులు పాల్గొన్నారు.





సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు బాసరలోని ఆర్‌జీయూకేటీ-ఐఐఐటీ, న్యాక్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. గురువారం హైటెక్స్‌లోని న్యాక్‌లో నిర్వహించిన సమావేశంలో న్యాక్ డిజి కే.బిక్షపతి, డైరెక్టర్ శాంతి శ్రీతోపాటు ఆర్‌జీయూకేటీ-ఐఐఐటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ-సిటీబ్యూరో

గౌడవెల్లిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ జి.సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ కోర్టు న్యాయమూర్తులు ఆర్.లావణ్య, కె.పార్థ సారథి రావు, జెడ్పీటీసీ శైలజ విజయానంద రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఏపీపీ సుగుణాదేవి విచ్చేశారు. అనంతరం సర్పంచ్ న్యాయమూర్తులు, జెడ్పీటీసీ ఉపాధ్యాయులకు, మహిళల, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో పోటీపడి మరీ ముందుకు దూసుకు పోతున్నారని అన్నారు. వారిని ప్రోత్సహిస్తు మహిళలపై ఎల్లపుడూ గౌరవం చాటలన్నారు. న్యాయమూర్తి లావణ్య మాట్లాడుతూ గౌడవెల్లి గ్రామంలో ఇలాంటి మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు న్యాయపరంగా కొన్ని సలహాలు సూచనలు వారికి తెలియజేశారు. జెడ్పీటీసీ శైలజ విజయానందారెడ్డి మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజంలో విలువ లేదని పురుషుల పోటీగా మహిళలు కూడా పోటీ పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, అడ్వకేట్లు జి.శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పి.సదానందగౌడ్, కోఆప్షన్ సభ్యులు డి గోపాల్, జిల్లా, మండలపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, వైద్యశాఖ ఆశలు, డ్వాక్రా మహిళలు, పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. న్యాయమూర్తులు, సర్పంచ్, జెడ్పీటీసీ ఉపాధ్యాయులకు, మహిళలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువలతో సన్మానించారు.

అల్లూరి సీతారామరాజు అడుగుజాడలో యువత నడవాలి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మన్యం వీరుడు అల్లూరి సీతారామారాజు అడుగు జాడలో యువత నడవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనతో పాటు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్,ప్యాడ్, పెన్నులు) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరిలిచి పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. 22 ఏళ్ల చిన్న వయసులోనే మన్యం ప్రజలను కలుపుకుని బ్రిటీష్ పాలనను ఎదిరించిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలలో భాగంగా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సన్నదం కోసం పరీక్షల కిట్ (జామెట్రీ బాక్స్,ప్యాడ్, పెన్నులు) అందించడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ,సమాజం కు మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి , ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విద్య సాగర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కుమార స్వామి, దానయ్య, అనిల్, జుబెర్, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు, క్షత్రియ యూత్ ఫౌండేషన్ సుధీర్ వర్మ, రాంబాబు రాజు, కృష్ణం రాజు, నరసింహ రాజు, కిరణ్, బుచ్చి రాజు, శ్రీపతి, వినయ్ వర్మ, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



నాచారం కార్పొరేటర్‌కు పితృ వియోగం



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శాంతికి పితృ వియోగం కలిగింది. ఆమె తండ్రి అయిటిపాముల విఠల్ గురువారం ఉదయం కన్నుమూశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామానికి చెందిన జ్యోతిష్య పండితులు విఠల్ సిద్ధాంతి. 1946లో జన్మించిన ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె నాచారం కార్పొరేటర్ శాంతి. తండ్రి మరణంతో ఆమె శోకసముద్రంలో మునిగిపోయారు. అంత్యక్రియలకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ నాచారం డివిజన్ శ్రేణులు పాల్గొని శాంతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

బాడీ బిల్డర్స్‌ను అభినందించిన నెమలి అనిల్



నవతెలంగాణ-నాచారం

బాడీ బిల్డింగ్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన మల్లాపూర్ క్యాస్ట్ గౌతం టీం బాడీ బిల్డర్స్ ప్రతినిధులకు యూత్ కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ అభినందనలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేందుకు బాడీబిల్డర్స్ ప్రాక్టీస్ ద్వారా ఎంతో దఢత్వంగా శరీర హావభావాలను ప్రదర్శిస్తారని తెలిపారు.. 2023 బాడీ బిల్డర్స్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ కిరణ్, తెలంగాణ శేఖర్, ఆలీ క్లాసిక్ గ్రేటర్ హైదరాబాద్ ప్రథమ స్థాయిలో నిలిచినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక యువకులు, కో బాడీబిల్డర్స్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్, ఏఆర్వో నర్సింహారెడ్డి
- మైక్రోఅబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓపీవోల శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మహబూబ్ నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు చెందిన మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓపీవోలు తమ విధులు ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. ఈనెల 13న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయంలతో కలిసి మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీవోలతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, ఏఆర్వో నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియమితులైన మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.అధికారులు ప్రతి ఎన్నికను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ నుంచి ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను క్షుణ్ణంగా చదవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులపై ఎక్కువగా బాధ్యత ఉన్నప్పటికీ, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కూడా అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏదైనా కారణాలతో ప్రిసైడింగ్ అధికారి ఎన్నికలు నిర్వహించలేనట్టయితే అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి కూడా ఎన్నికలు నిర్వహించే విధంగా సంసిద్ధంగా ఉండాలన్ని సూచించారు. ప్రతీ ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా నిర్వహించాలన్నారు. అధికారులు చేయాల్సినవి చేయకూడని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకొని జాగ్రత్తగా ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పించడం జరిగిందని అదనపు కలెక్టర్, స్పష్టం చేశారు. జిల్లాలో 14 పోలింగ్ స్టేషన్లకుగాను 8 పోలింగ్ కేంద్రాలు కీసర డివిజన్ లో, మరో 6 పోలింగ్ కేంద్రాలు మల్కాజిగిరి డివిజన్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,536 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 3,038, మహిళా ఓటర్లు 3,498 మంది ఉన్నారని వివరించారు. ఓటింగ్, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇంకా ఏమైనా అంశాలు తెలియకపోయినా సందిగ్ధం ఉన్నా ముందుగానే వాటిని తెలుసుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా సరి చూసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, ఎన్నికల మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మహిళలు సమాజం లో ఆదర్శవంతంగా ఉండాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. మహిళా అధికారులకు చెస్, క్యారమ్, వీల్ చైర్ పోటీలు కూడా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి మాట్లాడుతూ, మహిళల పట్ల చెప్పేది ఒకటి చేసేది ఒకటి లాగా సాగుతున్నదన్నారు. ప్రస్తుతం దేశ రాష్ట్రపతిగా మహిళ ఉన్నా , వెనక్కి పోయి చూస్తే, ఎంత మంది ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఉండేవారో మనకు తెలియని విషయం కాదన్నారు. ఇప్పటికీ కొన్ని మధ్య ప్రాశ్చ్య దేశాలలో మహిళలు రాజకీయ పదవులకు పోటీ చేసే హక్కు లేదంటే మహిళల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో స్పష్టమవుతోందన్నారు. వారితో పోల్చు కుంటే మనమే కొంత బెటర్ అన్నారు. ఎక్కడైతే స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలు కొలువు దీరుతారని నానుడి ఉన్నా స్త్రీలను దేవతలుగా కాకపోయినా కనీసం వ్యక్తిగా నైనా గౌరవించాల్సిన అవసరం ఉందనీ ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా క్రీడా పోటిలలలో గెలుపొందిన మహిళలు అధికారులను అదనపు కలెక్టర్ సత్కరించి,



మెముంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.వో లింగ్యా నాయక్ , జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఆఫీసర్ రాంచందర్ , స్పోర్ట్స్ ఆఫీసర్ బలరామరావు, లా ఆఫీసర్ చంద్రావతి, డీఈఓ విజయ కుమారి, ఉద్యాన శాఖ అధికారినీ నీరజా గాంధీ, జలవనరుల శాఖ అధికారి రేవతి, జిల్లా మత్స్య శాఖ అధికారినీ పూర్ణిమా సింగ్, లేబర్ ఆఫీసర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు బాధ్యతగా విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుంది

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మహిళలు బాధ్యతగా విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారంజిల్లా కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు వారు సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం జిల్లా ఆరోగ్యశాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహిళ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు గౌరవం, సంరక్షణ, మద్దతు ,ప్రేరణ అవసరం అని, నేటి స్త్రీ ఒకరిపై ఆధారపడిన ఆత్మ కాదు అని , ప్రతి విషయంలో స్వతంత్ర ,స్వావలంబన ప్రతీ రంగంలో రాణించే సామర్థ్యం ఉంది అని పేర్కొన్నారు.

జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారిని శేషు పద్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మన్మధమ్మా , సీనియర్ అసిస్టెంట్ అనిత , పద్మ జిల్లా ప్రోగ్రామ్మె అధికారి(ఎన్ఎచ్ఎం) మంజుల రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ నాగ లక్ష్మి టైపిస్ట్ జేవీడీ మారుతీ, జిల్లా అకౌంట్స్ మేనేజర్ (ఎన్ఎచ్ఎం) శ్రీ విద్య, అకౌంటెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు దివ్య సుప్రియ, నాల్గవ తరగతి ఉద్యోగులు అమరేశ్వరి, సరోజినియమ్మలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్‌టెన్షన్ మీడియా అధికారి వేణు గోపాల్ రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పాలు బాయి ఈశ్వర్, సూర్య ప్రకాష్ , సూపర్‌వైజర్ శ్రీకాంత్ రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, గిరి కాంత్, జూనియర్ అసిస్టెంట్లు జేమ్స్ దాస్ , శ్రీకాంత్ , అక్షయ్, శ్రీచంద్ జిల్లా డేటా మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని 8వ డివిజన్ సంతోష్‌నగర్ కాలనీవాసుల సొంత నిధులతో డిప్యూటీ మేయర్ సహకారంతో 100 మీటర్ల భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సమస్యలు లేని కార్పొరేషన్ తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో ప్రగతికి దూరంగా ఉన్న కార్పొరేషన్.. నేడు ప్రగతి పనులతో విరాజిల్లుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, హహ్మాద్సాధిక్, మల్లారెడ్డి, నర్సింహులు, చంద్రయ్య, భారతి, హారిక, కళావతి, రమా, కాలనీవాసులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

పన్ను వసూళ్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు వసూళ్లను బిల్ కలెక్టర్లు 100 శాతం వసూలు చేసేలా విధులు నిర్వహించాలన్నారు. సెలవు రోజులలో కూడా పన్నులు మున్సిపల్ కార్యాలయంలోనూ బిల్ కలెక్టర్ల వద్ద తీసుకోవలన్నారు. ప్రజలం దరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించవలసిందిగా పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి , కార్యాల యం మేనేజర్ చంద్రశేఖర్ ,బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

'అంధత్వ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..'



నవతెలంగాణ-నాచారం

కంటి వెలుగు ద్వారా అంధత్వ రహిత సమాజాన్ని నిర్మిద్దామని నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పడాల సాయి బాబాలు అన్నారు. నాచారం వెంకటేశ్వర భక్త సమాజంలో(కమ్యూనిటీ హాల్) ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగుల పరీక్ష కేంద్రాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ప్రతినిధులందరూ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగుల కార్యక్రమాన్ని నాచారం ఓల్డ్ విలేజ్, అంబేద్కర్ నగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పాండురంగం గౌడ్, శ్రీశైలం, యాదగిరి గౌడ్, జగన్నాథం, ఎల్లేహ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపైనే ఇసుక, కంకర..

- వాహనదారులు పోయేదెట్లా....?

నవతెలంగాణ- నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీల్లో నూతన ఇండ్ల నిర్మాణం చేపడుతున్న సమయంలో రహదారులపైనే ఇసుక ,కంకర , సిమెంట్ ఇతర సామగ్రి వేయడంతో ఆ దారిన వెళ్ళే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇండ్ల యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది నెలల తరబడి వీటిని రోడ్లు పైనే ఉంచడంతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లపై భవన నిర్మాణ సామగ్రి వేయొద్దని, ఫిర్యాదు చేస్తే చర్యలు తీసు కుంటామని అధికారులు అంటున్నా ఆచరణలో ఎక్కడ ఇది అమలు కావడం లేదని పలువురు అంటున్నారు. రోడ్లు పైనే ఇసుక, కంకర, ఇటుక తదితర సామగ్రి ఏడాది పొడవునా దారులపై ఉంటుందని.. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ సంఘాలు పిర్యాదు చేసిన చర్యలు కరవయ్యాయని వారంటున్నారు. కొన్ని చోట్ల దారి పైనే వాచ్‌మెన్ నివాసానికి గుడిసెలు వేస్తున్నారని, దాంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. చాలా సార్లు వాహనదారులు, యజమానులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

జై జవాన్ కాలనీలో శ్రామిక మహిళ నాయకులకు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జై జవాన్ కాలనీ రీడింగ్ రూమ్ హాల్ నందు మహిళా నాయకులకు సన్మానం చేశారు. మున్సిపల్ శ్రామిక మహిళ కె మాధవి, వికలాంగుల హక్కుల సాధన నాయకురాలు అమరావతి అమ్మ లకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పి.తిరుమలయ్య యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల కోసం నిత్యం పోరాడుతున్న అమరావతి అమ్మకు, కాలనీ పరిశుభ్రంగా ఉంచడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలు కె మాధవిలకు కమిటీ తరపున సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. వీరిని గౌరవించి సన్మానం చేయడం అంటే మన మహిళలందరినీ మనం గౌరవించుకున్నట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కాప్రా కార్యదర్శి పి వెంకట్, కాలనీ అసోసియేషన్ నాయకులు ఎస్ఎం సాహెబ్, జి సత్యనారాయణ,సలీం, కే నారాయణ, జీ ఆర్ రెడ్డి నగర్ అధ్యక్షులు అల్లూరయ్య, మున్సిపల్ జవాన్ అశోక్ పాల్గొన్నారు.

భాగ్యశ్రీ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్యవైశ్య సంఘ కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళల మధ్య కేక్ కట్ చేశారు అనంతరం సంబరాలు ప్రారంభించారు మహిళలు బతుకమ్మ దాండియా ఆడుతూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, పాండు యాదవ్, బీఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్‌తో పాటు టీంశ్యామ్ అన్న యువసేన ఏడో వార్డు సభ్యులు, స్థానిక మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు గౌరవం ఇచ్చే సంస్కృతి తెలంగాణదన్నారు. కార్యక్రమంలో మహి ళలు, యువతులు భారీ సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేశారు

మహిళలు అభివృద్ధి సాధించిన నాడే దేశం అభివృద్ధి

- ఎస్ఎంఎస్ ఫౌండర్, చైర్ ఉమెన్ మంజుల రావు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి సాధించిన నాడే దేశం అభివృద్ధి సాధ్యమని ఎస్ఎంఎస్ ఫౌండర్ ,చైర్ ఉమెన్ మంజుల రావు అన్నారు. భ్రమరాంబిక మల్లికార్జున మహిళ మండలి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అల్వాల్ రాజీవ్ గాంధీ వీకర్ సెక్షన్ లో ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఆమె మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా అటు రాజకీయాల్లో, ఇటు ఉద్యోగాల్లో, స్వయం ఉపాధిలో పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. మహిళలరే మెరుగైన అవకాశాలు నిండుగా ఉన్నాయని, వారు ఏకతాటిగా ఉండాలన్నారు. మహిళలు ఎట్టి పరిస్థితుల్లో నూ ఆ ధైర్య పడద్దన్నారు. ధైర్యంగా ఉండి మీరు ఎంచుకున్న రంగంలో రాణించాలని చెప్పారు. ఒకరికొకరు సహాయ సహకారం అందించుకోవాలని సూచించారు. భర్తతో ప్రేమ భావం కలిగి ఉండి, అన్యోన్యంగా మసలు కోవాలని కోరారు. మహిళా మండలి అధ్యక్షురాలు జ్యోతి యాదవ్ ఆధ్వర్యంలో అతిథులను, జీహెచ్ఎంసి ఆర్పీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, శకుంతల నాయుడు, బబిత ,శారద ,రమాదేవి, కుసుమా గాంధీ ,నీతా గ్లోరీ, షీలా ,పుష్ప, రాజకుమారి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



ఆలయాన్ని తెరిపించాలంటూ మంత్రిని కలిసి వినతి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డులోని లాల్‌బజార్‌లో హనుమాన్ ఆలయాన్ని తెరిపించాలని, ఆలయానికి దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు రంగ రవీంద్ర గుప్తా గురువారం మంత్రి హరీశ్‌రావును, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ హనుమాన్ దేవాలయానికి భక్తులను పోనీయకుండా ఆర్మీ అధికారులు వెనుకదారి మూసేశారని ఆరోపించారు. దాంతో భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఆ దారిని తెరిపించాలని కోరారు. కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఆలయాన్ని తెరిపించి, ఆలయం దారిని తెరిపించేందుకు మంత్రి హామీ ఇచ్చారని రంగారావు తెలిపారు. కార్యక్రమంలో జార్జ్ పవన్ గౌడ్, అమిత్, వెంకట్, రాజేందర్ పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల కేంద్రానికి కిరాణా వస్తువులు అందజేత

నవతెలంగాణ - సరూర్‌నగర్



మార్చి 9న చౌటుప్పల్‌లోని అమ్మానాన్న మానసిక వికలాంగుల పుణ్యక్షేత్రంలో గల మతిస్థిమితం లేని అభాగ్యులకు 100 మంది మహిళల భాగస్వామ్యంతో ఓ చారిటబుల్ ట్రస్ట్ వారు రూ.50,000 విలువ గల కిరాణా ఐటమ్స్, మగవారి కోసం షార్ట్స్, ఆడవారి కోసం నైటీలు, పండ్లు కాలనీలో సేకరించిన పాత బట్టలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన మహిళలతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి , ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ నాగమల్లు ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో మహిళా దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర విద్య శాఖ మంత్రి పి.సబిత ఇంద్రా రెడ్డి ఆదేశం మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, మహిళలు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, లిక్కీ మమత కృష్ణారెడ్డి, జెనిగ భారతమ్మ, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, వివిధ కాలనీల మహిళలు పాల్గొన్నారు.

తగిన జాగ్రత్తలతోనే మూత్రపిండాల వ్యాధుల నుంచి రక్షణ

- సరైన సమయానికి ఆస్పత్రులకు వెళ్లడం కీలకం
- ప్రపంచ కిడ్నీడే సందర్భంగా అవేర్ గ్లెనీగల్స్ గ్లోబల్ ఆస్పత్రిలో హెల్త్ టాక్

నవతెలంగాణ-ఎల్బీనగర్

గతంలో కొవిడ్ సమయంలో వివిధ కారణాల వల్ల ఎక్కువ మంది ఆస్పత్రులకు వెళ్లలేకపోయారు. అప్పట్లో ఆస్పత్రికి వెళ్తే కొవిడ్ సోకుతుందన్న భయాందోళనలకు తోడు, ఆస్పత్రుల ఖర్చులు కూడా కాస్త ఎక్కువగా ఉండటంతో వెనుకాడారు. అలాంటివారిలో చాలామంది మూత్రపిండాల రోగులు ఉన్నారని, వారందరికీ ఇప్పుడు దీర్ఘకాల చికిత్సలు అందించాల్సివస్తోందని నగరంలోని ప్రముఖ ఆస్పత్రులలో ఒకటైన అవేర్ గ్లెనీగల్స్ గ్లోబల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో గురువారం మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు మూత్రపిండాల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక టాక్ షో నిర్వహించారు. అందులో వైద్యులు మాట్లాడుతూ అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం - ఊహించనివాటికీ



సిద్ధపడటం, నిస్సహాయులకు మద్దతు అనేది ఈసారి ప్రపంచ కిడ్నీ డే థీమ్. గతంలో వివిధ కారణాల వల్ల ఆస్పత్రులకు వెళ్లలేక, మూత్రపిండాల వ్యాధులు తీవ్రస్థాయిలో ఉన్నవారికి, చికిత్స ఖర్చులను భరించలేనివారికి కూడా సులభంగా అందుబాటులో మూత్రపిండాల చికిత్సలు అందించాలని నిర్ణయించాం అన్నారు. మూత్రపిండాల వ్యాధులు రావడానికి ప్రధాన కారణం మధుమేహం, రక్తపోటు, అధిక బరువు కారణం అన్నారు. ఈ మూడింటినీ నియంత్రణలో ఉంచుకుంటే చాలావరకూ ఈ వ్యాధులు దరిచేరవు అని తెలిపారు. అలాగే ఫాస్ట్ ఫుడ్స్ తినడం మానేసి, తగిన ఆహారపు అలవాట్లు చేసుకోవాలి అన్నారు . ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 40 ఏళ్లు దాటినవారు క్రమం తప్పకుండా ప్రతియేటా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కొవిడ్ సమయంలో మూత్రపిండాల సమస్యలు వచ్చినా చాలామంది గుర్తించలేకపోయారని అన్నారు. ఆస్పత్రులకు వెళ్లకపోవడం, పరీక్షలు చేయించుకోకపోవడంతో అవి బయటపడలేదని తెలిపారు. అలాంటివాళ్లు ఇప్పటికీ ఇంకా చికిత్సలు పొందాల్సి వస్తోందని తెలిపారు. అవేర్ గ్లెనీగల్స్ గ్లోబల్ ఆస్పత్రిలో డయాలసిస్, అడ్వాన్స్‌డ్ డయాలసిస్, మూత్రపిండాల మార్పిడి, జీవన్‌దాన్ ద్వారా మూత్రపిండాల సేకరణ లాంటి సదుపాయాలన్నీ ఉన్నాయి అన్నారు. పిల్లలకు మూత్రపిండాల వ్యాధులను ప్రత్యేకంగా చూసే సదుపాయం ఉందని వైద్యులు వివరించారు. ఈ టాక్‌షోలో పాల్గొన్నవారిలో అవేర్ గ్లెనీగల్స్ గ్లోబల్ ఆస్పత్రికి చెందిన సీనియర్ నెఫ్రాలజిస్టు, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ శశిధర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ రాజేంద్ర, యూరాలజిస్టులు డాక్టర్ వేణు, డాక్టర్ నవీన్, సీవోవో డాక్టర్ సతీందర్ సింగ్ సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడ్నీ రోగులకు ఉచితంగా ఓపీడీ సేవలతో పాటు కొన్నిరకాల కిడ్నీ పరీక్షలు, ఫైబ్రోస్కాన్ ఉచితంగా అందిస్తున్నాము అన్నారు.

బాలాపూర్‌లో విద్యార్థి దారుణ హత్య

- డిగ్రీ విద్యార్థిని కత్తులతో హతమార్చిన వైనం
- హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని అనుమానం
- బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అర్ధరాత్రి వాష్ రూమ్ కోసం ఇంట్లో నుంచి బయటికి వచ్చిన ఓ డిగ్రీ విద్యార్థిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దారుణంగా హతమార్చిన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టిస్తుంది. హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. బాలాపూర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ... నాగర్‌కర్నూల్ వెల్దండ మండల్‌కు చెందిన డెగావత్ ఫూల్ సింగ్ కుటుంబం 20 ఏళ్ల క్రితం షాహిన్ నగర్ లోని వాది యే ఉమర్ ప్రాంతానికి వలస వచ్చారు. ఫూల్ సింగ్ కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు సంతానం. డెగావత్ పవన్ (22) డిగ్రీ చదివేవాడు. సంవత్సర కాలంగా పవన్ కు అదే ప్రాంతానికి చెందిన వేరే వర్గానికి చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఇరు వర్గాల మధ్య గొడవలు తలెత్తుతున్నాయని, మరోమారు బుధవారం సాయంత్రం కూడా యువతి బంధువులు పవన్‌తో డబ్బుల విషయంలో గొడవకు దిగినట్లు తెలిసిందన్నారు. ఇరువర్గాల మధ్య బేదాభిప్రాయాలు తలెత్తాయి. కాసేపటికే ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. రాత్రి 11.40 గంటలకు పవన్ వాష్ రూమ్ కని బయటికి వచ్చాడు. అప్పటికే అక్కడ మాటువేసిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దారుణంగా దాడిచేశారు. తీవ్ర గాయలైన పవన్ పరిగెత్తుకుంటూ ఇంట్లోకి వచ్చి కుప్పకూలాడు. దాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి కూడా వస్తుండడాన్ని గమనించిన కుటుంబసభ్యులు పెద్ద పెట్టున కేకలు వేశారు. దీంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన పవన్ ను చికిత్స నిమిత్తం ఆటోలో ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మహేశ్వరం డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ అంజయ్య, బాలాపూర్ ఇన్స్పెక్టర్ భాస్కర్ లు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పవన్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు పవవ్ ప్రేమించిన యువతి బాబాయ్ గౌస్, సద్దాంలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నాయి బ్రాహ్మణుల కులవృత్తికి రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-ఎల్బీనగర్

కార్పొరేట్ సంస్థలను తరిమికొట్టాలని, కులవృత్తులను కాపాడుకోవాలంటూ తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం దిల్‌సుఖ్ నగర్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఇతర కులస్తులు ఏర్పాటు చేస్తున్న సెలూన్ దగ్గర నాయి బ్రాహ్మణులు దీక్ష చేపట్టారు. ఇతర కులస్తులు, కార్పొరేట్ సంస్థలు నాయీ బ్రాహ్మణ వృత్తులోకి వచ్చి తమ పొట్టను కొడుతున్నారని, దీనిపై కేసీఆర్, కేటీఆర్ స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని నాయి బ్రాహ్మణులు డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న షాపు నిర్మాణ పనులు ఆపకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్ వెంట తెచ్చుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అక్కడున్న పోలీస్ సిబ్బంది పెట్రోల్ బాటిల్ లాక్కొని సర్ది చెప్పే ప్రయత్నం చేయడం జరిగింది. ఇతర కులాల వారు, కార్పొరేట్ సంస్థల వారు తమ కులవృత్తిని దొంగ దెబ్బ తీసి మమ్మల్నిరోడ్డు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి మంత్రసాని పాత్ర కార్పొరేట్ సంస్థలు నిర్వహిస్తారా అని నిలదీశారు. పురుడు చేసి, పుట్టి వెంట్రుకలు తీస్తారా అని ప్రశ్నించారు. పెళ్లిళ్ల కార్యక్రమాలు మైలపోలు చేస్తారా అని అన్నారు. కర్మకాండ కార్యక్రమంలో పాల్గొని గుండ్లు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమాలు చేసి మా వృత్తిలోనికి రావాలని సవాల్ విసిరారు. నాయి బ్రాహ్మణులకు పోలీసులు సర్ది చెప్పారు. కుల వృత్తిని నమ్ముకొని బతుకుతున్న మాలాంటి వారి పొట్ట కొట్టొద్దని వేడుకొన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వద్దని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచమల బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, గడ్డి అన్నారం రాము, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు గొలనుకొండ అశోక్, క్షౌర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, అల్కాపురి రవికిరణ్, శ్రీనివాస్, ప్రసాద్ తరలివచ్చారు.

మోడీ దేశానికా, గుజరాత్ రాష్ట్రానికా ప్రధాని...?

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

దేశ ప్రధాని నరేంద్రమోడీ తన రాష్ట్రానికి తన స్నేహితుడు ఆదానీ కోసం చేస్తున్న విదేశీ పర్యటనలు, స్వదేశానికి వస్తున్న విదేశీ ప్రధానుల పర్యటనలు కేవలం గుజరాత్ చుట్టే తిరుగుతున్నాయని, ప్రధాని మోడీ దేశానికి ప్రధానా, కేవలం గుజరాత్ కేనా అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు డాక్టర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పిస్తా హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన స్నేహితుడైన ఆదాని కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని, నేడు జరిగే ఆస్ట్రేలియా-ఇండియా టెస్ట్ మ్యాచ్‌కు టాస్ చేసి ప్రారంభించి, ఆ దేశంలోని బొగ్గు గనులు ఆదానికి ఇప్పించి మనదేశంలో వాడకంలోకి తీసుకురావాలనే దురుద్దేశంతోనే ప్రధానమంత్రి ఈవిధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈడీ నోటీసులతో బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, గజ్జల మధుసూదన్‌రెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి

చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నవతెలంగాణ-సరూర్‌నగర్



రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం ఆర్కే పురంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముందుగా ఉప్పల శ్రీనివాస్ గుప్తని టెంపుల్ చైర్మెన్ జగిని రమేష్ గుప్త, దేవాలయ కమిటీ సభ్యులు, పండితులు, పూజారులు కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్ట్ చైర్మెన్, సభ్యులు కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందడం కోసం రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఆనందంగా వుండాలని దీవించాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రంగారావు, రాజు శ్రీవాస్తవ, దేవాలయ కమిటీ సభ్యులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఈటెక్ సంప్రది

నవతెలంగాణ-ఘట్‌కేసర్





విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే కళాశాలలో ఈ టెక్ సంప్రదిని నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మెన్ నల్ల నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల చౌదరిగూడ గ్రామపంచాయతీ నల్ల నర్సింహారెడ్డి కళాశాలలో టెక్ సంప్రతి, ఫార్మ సంప్రతి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ నల్ల నర్సింహారెడ్డి, డైరెక్టర్ సి.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన వివిధ కంపెనీల సీఈఓలను మేనేజింగ్ డైరెక్టర్లు దాదాపు 2500 మంది విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్‌లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఫెస్టివల్‌లో పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ టెక్నికల్ క్విజ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 9.10.11 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. కల్చరల్ యాక్టివిటీస్‌లో 600 మంది విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ 600మంది విద్యార్థులు వెస్ట్రన్ సంప్రదాయ పద్ధతిలో టాలెంట్‌ను నిరూపించుకుంటారని అన్నారు. 15 రోజుల నుండి వివిధ రకాల స్పోర్ట్స్ కండక్ట్ చేస్తున్నామని తెలిపారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిలైట్ కంపెనీ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కళాశాల చైర్మెన్ నల్ల నరసింహారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సివి కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కోటమర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ అభ్యర్థికి సీపీఎస్‌ఈయూ మద్దతు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీటీ జేఏసీ, పలు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపర్చిన పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) సంఘం మద్దతు ప్రకటించింది. గురువారం పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి టీఎస్‌సీపీఎస్‌ఈయూ సంఘం మద్దతు కోరగా..ఈ మేరకు ఆ సంఘ అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన దృష్ట్యా నియోజకవర్గ జిల్లా శాఖలతో సంప్రదించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలిపారు. కాబట్టి టీఎస్‌సీపీఎస్‌ఈయూ సభ్యులందరూ 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

అబ్దుల్లాపూర్‌మెట్ హత్య కేసులో సంచలన విషయాలు..

- వైరలవుతున్న హరిహర కృష్ణ, అతని ప్రియురాలి స్టేట్‌మెంట్‌లు
- ముగిసిన హరిహర కృష్ణ పోలీస్ కస్టడీ

నవతెలంగాణ-హయత్‌నగర్

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు గత నెల 17న తన ప్రియురాలి కోసం స్నేహితుడిని దారుణంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. తన ప్రియుడు హత్య చేసిన విషయం తెలిసినా.. ఆ మరుసటిరోజే హరిని కలిసినా, ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా దాచి పెట్టినట్టు నిందితుడి ప్రియురాలు ఒప్పుకుంది. నిందితుడు హరిహర కృష్ణ, అతని ప్రియురాలు విచారణలో చెప్పిన విషయాలు వైరలవుతున్నాయి.

హరిహర కృష్ణ విచారణలో చెప్పిన విషయాలు అతని మాటల్లో.. 'నేను ఇంటర్ 2017-2019 మధ్య దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ జూనియర్ కాలేజ్‌లో చదువుకున్నాను. నవీన్ నాకు ఇంటర్ సెకండ్ ఇయర్‌లో పరిచయం అయ్యాడు. తర్వాత నవీన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, నేను అరోరా ఇంజనీరింగ్ కాలేజ్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాము. నవీన్‌కు ఒకమ్మాయి (ప్రస్తుతం హరి ప్రియురాలు) పరిచయం అయ్యాక ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఇద్దరూ ఆ విషయాలు అన్నీ నాకు చెప్పేవారు. అయితే నవీన్ ఇంకో అమ్మాయితో తిరుగుతున్నాడు అని ఆమె గొడవపడి అతనితో సరిగ్గా మాట్లాడలేదు. ఆమె అంటే నాకు చాలా ఇష్టం. వారిద్దరూ విడిపోయారని తెలిసి 9 నెలల క్రితం తాను ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాను అని చెప్పగా ఆమె కూడా ఒప్పుకుంది. నవీన్ అప్పుడప్పుడు అమ్మాయికి కాల్ చేసి, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బంది పెట్టేవాడు. నవీన్ ఫోన్ చేసినా ఆమె మాట్లాడేది కాదు. నవీన్ మీద కోపంతో అతన్ని చంపాలని మూడు నెలల క్రితం డిసైడ్ అయ్యాను. రెండు నెలల కిందట మలక్‌పేట డీ మార్ట్‌లో ఒక కత్తి, మెడికల్ షాప్‌లో రెండు జతల ప్లాస్టిక్ గ్లౌజ్‌లు కొన్నాను. అవి నా బ్యాగ్‌లో దాచాను. జనవరి 16న మా ఇంటర్ ఫ్రెండ్స్ అంతా కలుసుకోవాలని అనుకున్నాము. కుదిరితే అదే రోజు నవీన్‌ను హత్య చేయాలని అనుకున్నా. కానీ ఆ రోజు అందరూ కలవడానికి కుదురలేదు. ఫిబ్రవరి17న ఉదయం 9గంటలకు నవీన్ నాకు కాల్ చేసి హైదరాబాద్ వస్తున్నానని చెప్పాడు. తరువాత ఎల్‌బీనగర్‌లో వున్నాను అని చెప్పాడు. దాంతో నేను, నా స్నేహితుడు జీవన్ బైక్‌పై వెళ్లి పిక్ చేసుకున్నాము. నాగోల్‌లో భోజనం చేశాక జీవన్ వెళ్లిపోయాడు. నేను, నవీన్ మలక్‌పేటలోని మా ఇంటికి వెళ్లాము. ఆ రోజు రాత్రి నవీన్ హాస్టల్‌కు వెళతాను అంటే నేను కూడా వస్తా అని చెప్పి నవీన్‌ను చంపటానికి ఇదే మంచి ఛాన్స్ అనుకున్నాను. అయితే నా ఫోన్ నుంచి నవీన్ నా ప్రియురాలికి కాల్ చేసి 6,7 నిముషాలు మాట్లాడాడు. ఆ తరువాత రాత్రి 11 గంటలకు పెద్ద అంబర్‌పేట అవుటర్ దాటగానే ఈటైంలో అంత దూరం వద్దు అని చెప్పి మందు తాగాము. ఆ తరువాత ఆ అమ్మాయి గురించి నీకు ఒక విషయం చెప్పాలని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాను. నేను ఆమెను ప్రేమిస్తున్నానని.. ఆమెకు ఫోన్లు చేసి ఎందుకు ఇబ్బందిపెడుతున్నావు అని ప్రశ్నించాను. వెంటనే నవీన్ నన్ను చేతులతో కొట్టాడు. నేను అతన్ని బలంగా కొట్టి గొంతు నులిమి చంపేశాను. ఆ తర్వాత నా బ్యాగులో ఉన్న కత్తితో నేను ప్రేమించిన అమ్మాయిని ఇబ్బంది పెడతావా అంటూ కోపంతో ఛాతి భాగం నుంచి పొట్ట భాగం వరకు అడ్డం పొడుగు కోసేసి అతని గుండెను శరీరం నుండి వేరు చేశాను. నా ప్రియురాలిని శారీరకంగా కలుస్తావా అని అతని మర్మాంగాన్ని కోసేసి ఆ తర్వాత శవాన్ని చెట్లపొదల్లో పడేసాను. నవీన్ శరీర భాగాలన్నీ ఓ బ్యాగులో వేసుకొని బ్రాహ్మణపల్లి వైపు వెళ్లాను. అతని సెల్ ఫోన్‌ని రోడ్డు పక్కన పడేశాను. శరీర భాగాలను రాజీవ్ గృహకల్ప వెనకాల చెట్లపొదల్లో పడేసాను. బ్రాహ్మణపల్లిలో నేను నా ఫ్రెండ్ హసన్ ఇంటికి వెళ్లాను. ప్లాస్టిక్ బియ్యం సంచిని బాత్రూంలోకి తీసుకెళ్లి అతనికే తెలియకుండా రక్తంతో ఉన్న నా బట్టలు విప్పేసి సంచిలో వేసి బాత్రూంలో ఉన్న హసన్ బట్టలు వేసుకున్నాను. తర్వాత నేను నవీన్‌ను హత్య చేసిన సంగతి హసన్‌కు చెప్పాను అప్పుడు హసన్ నన్ను తిట్టి పోలీసులకు లొంగిపోవాలని చెప్పాడు. ఇప్పుడు చీకటి అయింది ఉదయం వెళ్తాను అని అతనికి చెప్పాను. అతను వద్దు అని చెప్పిన వినకుండా నేను అక్కడే ఆరోజు రాత్రి పడుకుని మరుసటి రోజు ఉదయం లేచి నేను పోలీసులకు లొంగిపోతానని చెప్పి రక్తంతో ఉన్న నా బట్టలు, షూస్, బ్యాగును సాగర్ కాంప్లెక్స్ బస్ స్టాప్ వద్ద రోడ్డు పక్కన చెత్తకుప్పలో పడేశాను. ఉదయం 10 గంటలకు నా ప్రియురాలికి ఫోన్ చేసి రోడ్డు మీదకి రమ్మన్నాను. అప్పుడు నవీన్‌ను చంపిన విషయాన్ని చెప్పాను. ఆమె నన్ను తిట్టి మందలించింది. తర్వాత నేను వరంగల్‌లో ఉన్న మా నాన్న దగ్గరికి వెళ్లి విషయాన్ని చెప్పాను. నాన్న నన్ను పోలీసుల ముందు లొంగిపోవాలని చెప్పాడు. అనంతరం ఫిబ్రవరి 24న హసన్ ఇంటికి రాగా పోలీసు వారు నీ గురించి నన్ను అడుగుతున్నారు ఇంకా ఎందుకు పోలేదు అని నన్ను నిలదీశాడు. దాంతో నవీన్ శరీర భాగాలు పడేసిన ప్రాంతానికి వెళ్లి ఆ సంచిని తీసుకొని హత్య చేసిన స్పాట్‌కి వచ్చాను. అక్కడే శరీర భాగాలన్నీ కాల్చేశాను. ఆ తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల ముందు లొంగిపోయాను.



ఈ కేసులో హరి హరకృష్ణ ప్రియురాలు రిమాండ్‌లో చెప్పిన విషయాలు ఆమె మాటల్లో..

'ఇంటర్ చదువుతున్నప్పుడే నవీన్, నేను ప్రేమించుకున్నాం. నవీన్, నేను చాలాసార్లు మా ఇంట్లో కలుసుకునేవాళ్లం. నవీన్ నేను గొడవ పడితే హరిహర కృష్ణ మాకు సర్ది చెప్పేవాడు. గొడవ జరిగినప్పుడల్లా హరిహర కృష్ణతో చెప్పుకునే దాన్ని. నవీన్ నాకు దూరం అయ్యాక హరిహర కృష్ణ నన్ను ప్రేమిస్తున్నానని చెప్పాడు. నవీన్ నాతో మాట్లాడడం నచ్చని హరి హరకృష్ణ ఒకసారి నవీన్‌ను చంపేసి నిన్ను కిడ్నాప్ చేసి ఎక్కడికైనా దూరంగా తీసుకెళ్తానని చెప్పాడు. ఎందుకు ఇలా మాట్లాడుతున్నావు అని నేను మందలిస్తే సరదాగా అన్నాను అన్నాడు. కొన్ని రోజుల తర్వాత హరిహర నన్ను వాళ్ల ఇంటికి తీసుకెళ్లి నవీన్‌ను చంపడానికి కొన్న కత్తిని, గ్లౌజ్ తీసి నాకు చూపించాడు. నేను నమ్మలేదు. ఎందుకు అలా మాట్లాడుతున్నావు.. అలాంటివి చేయకు జైలుకు వెళ్తావు అన్నాను. నేను అతనితో మాట్లాడట్లేదుగా.. అతనే నన్ను మరిచిపోతాడు అని చెప్పాను. దాంతో హరి సరదాకి అన్నాను అని చెప్పాడు. జనవరి 15న హరి నాకు ఫోన్ చేసి తన గెట్ టుగెదర్ పార్టీ 16న చేసుకుంటున్నాము అని చెప్పాడు. కానీ వారి పార్టీ క్యాన్సల్ అయిందని, మరుసటి రోజున నాకు హరి ఫోన్ చేసి చెప్పాడు. ఫిబ్రవరి 17న ఉదయం 9:40 గంటలకి నవీన్ తన ఫోన్ నుంచి హైదరాబాద్ వస్తున్నాను అని మెసేజ్ చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే హరి నాకు ఫోన్ చేసి నవీన్ వస్తున్న విషయం చెప్పాడు. నవీన్ కాల్ చేస్తే నేను వేరే వాళ్లతో రిలేషన్‌లో ఉన్నానని చెప్పమనగా అలాగే చెప్పాను. ఎందుకు అలా చేస్తున్నావ్ అని నవీన్ అంటుండగానే నేను ఫోన్ కట్ చేశాను. ఆ తర్వాత హరి నాకు కాల్ చేసి నవీన్ ఇంక నీతో మాట్లాడడు అని అంటే నేను సరే అన్నాను. మరుసటి రోజు ఫిబ్రవరి 18న ఉదయం 8 గంటలకు హరి నన్ను కలవాలని నాకు మెసేజ్ చేశాడు. శివరాత్రి రోజున ఉదయం 9:30కి వనస్థలిపురం నాగార్జున స్కూల్ పక్కన ఉన్న గల్లీలో రోడ్డుమీద హరిని కలిశాను. అప్పుడు హరి పాత బట్టలు వేసుకుని రాగా ప్రశ్నించగా నవీన్‌ను చంపిన విషయం, హసన్‌తో కలిసి నవీన్ అవయవాలు వారి ఇంటికి దూరంగా చెట్లలో పడేసినట్టు తెలిపాడు. ఎందుకు అలా చేశావు, వేరే లాగా మాట్లాడుకుని ఉండొచ్చు కదా అని అన్నాను. ఆ తర్వాత హరి వరంగల్ వెళ్తాను డబ్బులు కావాలి అని అడిగితే నేను హరికి రూ.1500 ఇచ్చాను. ఈ విషయం నేను నవీన్ స్నేహితులకు కానీ పోలీసులకు కానీ ఎవరికి చెప్పకుండా దాచి పెట్టాను. ఫిబ్రవరి 20న నేను కాలేజీకి వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వెళుతుండగా హరి నాకు ఫోన్ చేసి ఎల్బీనగర్ బస్ స్టాప్‌లో నన్ను కలిశాడు. నవీన్ నన్ను బండిమీద ఎక్కించుకుని బి.ఎన్.రెడ్డి నగర్ మీదుగా సాగర్ కాంప్లెక్స్ దగ్గర చెత్త పడేసిన చోటకు తీసుకెళ్లి హరి బట్టలు పడేసింది చూపించాడు. అక్కడి నుండి రాజీవ్ గృహకల్ప దగ్గర బ్యాగు పారవేసిన ఏరియాను, దాని తర్వాత బ్రాహ్మణపల్లి దగ్గర ఒక కంపెనీ పక్కన నవీన్ తలను, అతని ప్యాంటు, కత్తిని, సెల్ ఫోన్ పడేసిన స్థలమని దూరం నుంచి నాకు హరి చూపించాడు. తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్‌లో అమత ఫ్యామిలీ ధాబాలో నేను, హరి ఇద్దరం సాయంత్రం 4:30 గంటలకు బిర్యాని తిన్నాము. అక్కడి నుంచి తిరిగి వస్తూ నవీన్‌ను చంపిన ప్లేస్ ఇటువైపు అని దారిలో నాకు చూపించి, నన్ను మా ఇంటి దగ్గర దింపేసి వెళ్లిపోయాడు. నాకు నవీన్ వాళ్ల ఫ్రెండ్ తరుణ్ కాల్ చేసి నవీన్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది, నిన్న హైదరాబాద్‌కి వాళ్ళ ఇంటర్ ఫ్రెండ్‌ని కలవడానికి వచ్చాడు నీకేమన్నా కలిసిండా అని అడిగాడు నాకు తెలియదు అని చెప్పాను. మీ కామన్ ఫ్రెండ్ ఎవరో ఉన్నారంట అతని ఫోన్ నెంబర్ ఇవ్వమని అడిగితే నేను హరి ఫోన్ నెంబర్ మెసేజ్ చేసాను. ఫిబ్రవరి 21రోజు ఉదయ నవీన్ వాళ్ళ మామ హరికి ఫోన్ చేసి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇద్దాము హరిని రమ్మని చెప్పాడని హరి నాకు చెప్పాడు. హరి తన ఫోన్ స్విచాఫ్ చేసుకుంటాను అని చెప్పాడు. ఏదైనా ఉంటే హసన్‌తో ఫోన్లో టచ్‌లో ఉండమని హరి చెప్పాడు. అదే రోజు సాయంత్రం మళ్లీ తరుణ్ నాకు కాల్ చేసి నవీన్ గురించి ఏమైనా తెలిసిందా అని అడిగితే నాకు తెలియదు అని చెప్పినా. మా బావ భూపాల్ రెడ్డికి నవీన్ అనే అబ్బాయి తప్పిపోయాడు. నా ఫ్రెండ్స్ ఫోన్ చేస్తున్నారు అని చెప్పాడు. అప్పుడు మరల నవీన్ వాళ్ళ మామ నాకు ఫోన్ చేయగా మా బావ భూపాల్ రెడ్డి నా ఫోన్ తీసుకొని అతనితో మాట్లాడి మీ అబ్బాయి గురించి మాకు తెలియదు నేను అడ్వకేట్‌ని పదేపదే అమ్మాయికి ఫోన్ చేసి ఇబ్బంది పెట్టకండి అని చెప్పాడు. ఆ తర్వాత నాకు ఎవరు ఫోన్ చేయలేదు. ఫిబ్రవరి 23న నేను హసన్‌కు కాల్ చేసిన. హరి మిస్సయినాడని, వాళ్ళ అక్క బావ మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. వాళ్లని, నన్ను పోలీస్ స్టేషన్‌కి పిలుస్తున్నారు నేను కూడా వెళ్తున్నాను ఫోన్‌లో ఏదైనా చాట్ ఉంటే డిలీట్ చెయ్ నిన్ను కూడా పోలీస్ స్టేషన్‌కు పిలుస్తారేమో అని హసన్ చెప్పాడు. అప్పుడు నేను కొంత చాట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో డిలీట్ చేశాను. 24 ఫిబ్రవరి రోజున నా ఫ్రెండుకి హసన్ నుంచి ఇన్‌స్టాగ్రాంలో ఒక మెసేజ్ వచ్చింది. నన్ను ఎవరికి ఫోన్ చేయవద్దు అని.. ఎవరితో మాట్లాడవద్దు అని.. హరి గురించి ఎవరైనా అడిగితే తెలియదు అని చెప్పమన్నాడు. నా ఫ్రెండ్ నాకు అదే చెప్పింది. సుమారుగా 8:30 గంటలకు నేను, నా ఫ్రెండ్ ఎన్జీవోస్ కాలనీ బస్టాప్ వద్దకు హరి వచ్చి నన్ను కలిశాడు. పోలీసుల వద్ద లొంగిపోతున్నట్టు చెప్పాడు. నా ఫోన్ నుండి హసన్‌కి ఫోన్ చేసి బ్రాహ్మణపల్లి గేట్ దగ్గరికి రమ్మని చెప్పి నా దగ్గర నుండి వెళ్లిపోయాడు. హరి మధ్యాహ్నం ఒంటిగంటకు కాల్ చేసి నన్ను హస్తినాపురం బస్ స్టాప్ వద్ద ఉండమంటే నేను అక్కడ వెయిట్ చేశాను. హరి వచ్చి నన్ను కలిశాడు. అక్కడ హరి నన్ను కలిశాక నవీన్ తల, అతని భాగాలు బట్టలు తీసుకెళ్లి అతనిని చంపిన దగ్గరనే వేయి లేదంటే మాపైన కూడా అనుమానం వస్తది అని హసన్ చెప్పినట్టు హరి నాతో అన్నాడు. హరి, హసన్ ఇద్దరూ కలిసి రాజీవ్ గృహకల్ప వెనకాల పడేసిన బ్యాగు దగ్గరికి వెళ్లి ఇద్దరూ బ్యాగు తీసుకుని తిరిగి బ్రాహ్మణపల్లి దగ్గర ఉన్న కంపెనీ దగ్గరికి వెళ్లారు. అక్కడ నవీన్ కుళ్ళిపోయిన తలని, హసన్ ఖాళీ ప్లాస్టిక్ బియ్యం సంచిలో పడేసి రమ్మని చెప్పినాడు. ఆ సంచిని నవీన్ అవయవాలతో ఉన్న బ్యాగ్‌ని హరి ఒక్కడే తీసుకొని బండిమీద వెళ్లి నవీన్‌ని హత్య చేసిన ప్లేస్‌కు వెళ్లి అక్కడ అతని తలను, మొండెం దగ్గర పడేసినాడు అని నాతో హరి చెప్పాడు. అక్కడి నుండి హరి తన బండి బాగా దుర్వాసన వస్తుందని సాయిబాబా గుడి దగ్గర ఉన్న బైక్‌సర్వీసింగ్ పాయింట్‌లో సర్వీసింగ్‌కి ఇచ్చినానని నాతో చెప్పాడు. ఇద్దరం కలిసి మా ఇంటికి వెళ్ళాము. మా ఇంట్లో హరి స్నానం చేశాడు. మా బావ అడ్వకేట్ అయినందున అతనితో మాట్లాడాలని హరి చెప్పగా మా బావ భూపాల్ రెడ్డిని రోడ్డు మీదకు పిలిచి నవీన్ మర్డర్ గురించి చెబితే ఇది పెద్ద కేసు వెంటనే పోలీస్ స్టేషన్లో సరెండర్ కావాలని సలహా ఇచ్చాడు. హరి వెళ్లి అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిబ్రవరి 24న లొంగిపోయాడు' అని తెలిపింది. నవీన్ హత్య కేసులో ప్రధాన నిందితుడు హరిహర కృష్ణ పోలీస్ కస్టడీ ముగిసింది. కస్టడీ ముగియడంతో పోలీసులు హరిహర కృష్ణకు వైద్య పరీక్షలు నిర్వహించి జడ్జీ ముందు ప్రవేశపెట్టారు. హరిహర కృష్ణకు న్యాయమూర్తి 14రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించారు.

దేశపతి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారైన ప్రముఖ కవి దేశపతి శ్రీనివాస్ ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్, యువ నాయకుడు ముఠా జైసింహ, లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మెన్ ముచ్చ కుర్తి ప్రభాకర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరినీ ఆకట్టుకున్న చిన్నారుల ఆట,పాటల డ్యాన్సులు

నవతెలంగాణ-అంబర్‌పేట



సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన డ్రీమ్ కిడ్స్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూలు వార్షికోత్సవ దినోత్సవంలో చిన్నారుల ఆటల పాటలు డాన్సులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ సమస్యకు చర్యలు

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ల బస్తి లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ జలమండలి జీఎం సునీల్ కుమార్‌తో కలిసి నేడు, రేపు మంజిరా వాటర్ సమస్య ఉన్నందున వాటర్ ట్యాంకర్ల ద్వారా సప్లై చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో వాటర్ సమస్య మా దృష్టికి తీసుకొస్తే వాటర్ ట్యాంకర్లను పంపించేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. జలమండలి మేనేజర్‌నాయడు,బాబు,కిషోర్ పాల్గొన్నారు



వివాహ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నాచారం


నాచారం డివిజన్‌కు చెందిన మేడల రాజు గౌడ్ కుమార్తె వివాహం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో జరిగింది. పెండ్లి వేడుకల్లో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ చైర్మెన్ అబ్దుల్ రషీద్ (అశు) నాచారం డివిజన్ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, ఎయిమ్స్ చైర్మెన్ షబ్బీర్, నాయకులు రాజు, సాయి గౌడ్, రాఘవేంద్ర, మేడల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాల వారికి తాంబూలం ఇస్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-అడిక్ మెట్



అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన ముగ్గురినే బీఆర్ఎస్ పార్టీ ఎంపిక చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెల్లి అంజి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్షణమే బీసీలకు కూడా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 18 ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 14 పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే కేసీఆర్ మాత్రం అగ్రకులాలవారికి అగ్ర తాంబూలం ఇస్తున్నారన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తామని చెప్పిన సీఎం దాన్ని విస్మరిస్తున్నారని అన్నారు.



సుల్తాన్ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవం వేడుకలను మహిళా ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. పిహెచ్ఎన్ రామలక్ష్మి, ఏఎన్ఎంలు రమాదేవి, లలిత, మాధవి, మరియమ్మ, నాగమణి, స్టాఫ్ నర్స్, సుధారాణి, ఫార్మసిస్ట్ అలేఖ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సమగ్ర చికిత్స అందించడంలో విరంచి ఆస్పత్రి ఖ్యాతి

- హాస్పిటల్స్ సీఈఓ సాయి రవి శంకర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్‌లోని విరించి హాస్పిటల్లో ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. చికిత్స ముగించిన తర్వాత జీవనంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ, ఆలస్యం చేయకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విరంచి హాస్పిటల్స్ సీఈఓ సాయి రవి శంకర్ మాట్లాడుతూ.. తమ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగం వారు మూత్ర పిండాలను సంరక్షించుకొనేందుకు అవసరమైన సమగ్ర చికిత్స అందించడంలో ఎంతో ఖ్యాతి గడించిందని చెప్పారు. ఎంతో అనుభవజ్ఞుడైన డా. కె యస్ నాయక్ నేతృత్వంలో పని చేస్తున్న ఎంతో నైపుణ్యం కలిగిన నెఫ్రాలజిస్టుల ద్వారా కిడ్నీ సంబంధిత రుగ్మతలకు అవసరమైన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు, పెరిటోనియల్ డయాలసిస్, హిమో డయాలసిస్, నెఫ్రాలజీ క్రిటికల్ కేర్ లో అత్యవసర సేవలు మరియు కిడ్నీ న్యూట్రిషన్ లాంటి పలు రకముల చికిత్సలు, సేవలు అందిస్తోందని వివరించారు. అనంతరం ఆస్పత్రి ఛీఫ్ నెఫ్రాలజిస్టు డా. కె యస్ నాయక్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కింద చివరి దశ మూత్ర పిండాల వ్యాధితో భాదపడుతున్న వారిలో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడమే కాకుండా ప్రతీ రోగికి వ్యక్తిగత స్థాయిలో సేవలు అందించడం జరుగుతోందని చెప్పారు. ఇక హాస్పిటల్ వారు అందించే పెరిటోనియల్ డయాలసిస్ సేవలు అవసరమైన రోగులకు ఎంతో సులభమైన, సౌకర్యవంతమైన రీతిలో అందుకొంటున్నారని వివరించారు. ఇక సంస్థలోని హిమో డయాలసిస్ యూనిట్ లో అత్యున్నత శ్రేణి సాంకేతిక పరిజ్ఞానంతో కూడి అనుభవజ్ఞులైన సిబ్బందితో కూడి సేవలు అందించడంలో పేరు గడించిందని తెలిపారు. కార్యక్రమంలో చివరగా డా. పూర్వ బావికర్ నిజాన్ మాట్లాడుతూ కిడ్నీ ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి పలు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించడం ద్వారా మూత్ర పిండాలలోని లోపాలు కనుగోవచ్చని చెప్పారు. కార్యక్ర మంలో విరంచి హాస్పిటల్ వైద్యులు, వైద్యేతర సిబ్బందితో పాటూ పెద్ద ఎత్తున రోగులు, రోగి కుటుంబీకులు పాల్గొన్నారు. చివరగా వైద్యులు కార్యక్రమానికి హాజరైన పలువురు రోగుల సందేహాలను తీర్చారు.

ఓల్డ్ బోయిన్‌పల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ అస్మత్‌పేటలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం డివిజన్ మహిళా నాయకురాలు శాలిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్‌ను కట్ చేశారు. మహిళలకు జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మహిళా ప్రెసిడెంట్ లలిత, జనరల్ సెక్రెటరీ అనురాధ, దుర్గా దేవి, వాణి, పద్మక్క, సుమలత, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, డివిజన్ ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి, మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇజాజ్, ప్రధాన కార్యదర్శి హరినాథ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

గుండెకు సంబంధించిన సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

- కీసర సీఐ రఘువీర్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



గుండెకు సంబంధించిన సమస్యలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని కీసర సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు.గురువారం కీసర పోలీస్ స్టేషన్ లో పోలీస్ స్టేషన్ సిబ్బందికి, కీసర ఆటో డ్రైవర్లకు ఈ.ఏమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసేస్ 108 అనే సంస్థ నిర్వాహకులు శిక్షణ తరగతులను నిర్వహించారు. అకస్మాత్తుగా గుండె పోటు వచ్చి సృహ లేకుండా పడిపోయిన వారికీ సీపీఆర్ ఎలా చేయాలో అనే అంశంపై శిక్షణ తరగతులలో నేర్పించారు.ఈ కార్యక్రమంలో ఈ ఎం ఆర్ ఐ సంస్థ డాక్టర్. జావేద్ , ఈ. ఏమ్. టి. సత్యం కీసర 108 ఈ. ఏమ్.టి చిత్రం రవి, కీసర పోలిస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారికి ప్రశంస పత్రం అందజేశారు.

'బీజేపీ, బీఆర్ఎస్‌లను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు'



నవతెలంగాణ -నేరేడ్ మెట్

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నియంత పాలన కొనసాగిస్తున్న బిజేపీ ,బీఆర్ ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మల్కాజిగిరి ఎ బ్లాకు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 136 నేరేడ్‌మెట్ డివిజన్‌లోని చంద్రబాబు నాయుడు నగర్‌లో పాద యాత్ర నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...తొమ్మిదేండ్ల బిజెపి, బీఆర్ఎఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. నిత్యం ధరలు పెరుగుదల తో వారు అష్ట కష్టాలు పడ్డారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్, కేంద్రంలో నరంద్రమోడీల నియంత పాలనతో ప్రజలకు గుదిబండగా మారారని వీరిని ఇంటికి సాగనంపాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ రైతుకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రజలందరికి ఇండ్లు కట్టుకోవ డానికి రూ. 5 లక్షలు, ఇందిర మ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే సిలిందర్ గ్యాస్ ధర కేవలం రూ.500 లకే అందిస్తామని అన్నారు. నందికంటి శ్రీధర్ సమక్షంలో బీఆర్ఎస్ నుండి జాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తి రామచందర్, నాయకులు ఆర్. చంద్రశేఖర్, యర్రోళ నర్సింహ్మా చిర్ర రాజలింగం, చాకో, నిమ్మ అశోక్ రెడ్డి, డోలి రమేష్, పాండు, ప్రేమ్ కుమార్, కుట్టి శ్రీనివాస్, రఘు, బాలకృష్ణ, వెంకటేష్ యాదవ్, హేమంత్, పరమేశ్, బెంజమిన్, యన్. శ్రీనివా సులు, ఎ. పవన్ కుమార్, సంతోష్ యాదవ్, ప్రవీణ్, రెబ్బ వాసు , మరియమ్మ చాకో, వీనస్ మేరీ, ప్రభ, ఆశారాణి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

లివర్ దానం చేసిన మహిళలకు ఘన సన్మానం

నవతెలంగాణ- బంజారాహిల్స్



ప్రస్తుత సమాజంలో అన్నింట్లో ముందుంటున్న మహిళలు ఆరోగ్యపరమైన సమస్యలు, సవాళ్లు వచ్చినప్పుడుకూడా అంతే స్థాయిలో ముందుంటున్నారని సీనియర్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ చెరియన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ గురువారం నగరంలోని ఫిమేల్ ఆర్గాన్ డోనర్స్‌ను ఘనంగా సత్కరించడమే కాకుండా వారి ధైర్యాన్ని కొనియాడుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అవయవదానం చేసిన మహిళలను సీనియర్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ టామ్ చెరియన్ సత్కరించారు.

ఏఎంఎస్ ఎడ్యుకేషన్ కళాశాలలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళా సభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్‌పర్సన్, మాజీ కామర్స్ డీన్ ప్రొ. ఎం సులోచన అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మహిళా యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రో.యం.విజ్జులత మాట్లాడుతూ మహిళలు ఒకసారిగా ఎన్ని పనులనైనా చేయగలిగే సామర్థ్యం కలవారన్నారు. అంతేకాకుండా ప్రతీ మహిళ తన కలలను తానే సాధికారత చేసుకోవడానికి కృషి చేయాలని చెప్పారు. ప్రతీ మహిళ తమ కుటుంబ సభ్యులతో ఎంతో ఆదరభిమానాలతో సఖ్యతగా ఉండాలని తెలియజేశారు. విద్యతో, స్వయం కషితో పైకి వస్తారన్నారు. కళాశాల చైర్ పర్సన్ ఎం. సులోచన మాట్లాడుత ప్రతి మహిళా కూడా ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా ,ఉద్యోగిగా,అన్ని రకాలుగా తన బాధ్యతలను సవ్యంగా నిర్వర్తిస్తుంది అని తెలియజేశారు.కళాశాల కార్యదర్శి డాక్టర్ వాణి మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాలలోనూ అభివద్ధి చెందాలన్నారు. విద్యార్థుల అనేక సాంస్కృతిక కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బందం ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజ్ గిరి డివిజన్ పరిధిలోని ఎస్ పి నగర్ కు చెందిన రాములు కిడ్ని డాయాల్సిస్ ట్రీట్మెంట్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 2,50,000 చెక్కును ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి అధికార ప్రతినిధి జీఎన్‌వీ సతిష్ కుమార్, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నారాజు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ కు చెందిన బాలరాజ్ కుమారుడి వెన్నుపూస ట్రీట్మెంట్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 1,20,000 చెక్కును గౌతమ్ నగర్ సీనియర్ నాయకులు మేకల రాముాయాదవ్ కార్పొరేటర్ ఆఫీసు కార్యలయం లో గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావును మెడికల్ అధికారి డాక్టర్ కపూర్ మర్యాద పూర్వకంగా కలిసి భరణి కాలనిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజ్ గిరి డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎలాట్ చేయాలని వినతి పత్రం అందజేశారు. భరణి కాలని లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చేవారికి ట్రాన్స్పొర్టింగ్ సమస్య డెలివరిలకు వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుందని ఎమ్మెల్యేను కోరారు.

చర్చిలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అబిడ్స్‌లోని సన్నాఫ్ డేవిడ్ అమీన్ చర్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలు సారా సిస్టర్ డేవిడ్, రజిత, శిరీష, రాధా, షైనీ, శాంత ప్రియా, లీడిగా, ప్రీతిలను సన్మానించిన బీఆర్ఎస్ నాయకుడు ఆర్ ఏ వినోద్ కుమార్. కేం నరేందర్, శేఖర్ చారి తదితరులు ఉన్నారు.

ఫ్లై ఓవర్ వెంటనే ప్రారంభించాలి

యూత్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీవీకే ముందు ఉన్న ఫ్లై ఓవర్ పూర్తి అయినా ఇప్పటివరకు దాన్ని ఓపెన్ చేయడం లేదంటూ ఎల్.బి నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఫ్లై ఓవర్ ఓపెన్ చేయాలంటూ పెద్ద ఎత్తున గురువారం నిరసన వ్యక్తం చేశారు. ప్రజా క్షేమం కొరకే పనిచేస్తున్నామంటూ డబ్బాలు కొట్టె ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎలెక్షన్ కోడ్ అంటూ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఫ్లై ఓవర్ ఓపెన్ చేయడానికి అధికారులు ఉన్నారు కదా రాజకీయ నాయకులు ఎందుకంటూ, కావాలనే నిర్లక్ష్యం చేస్తూ ప్రజలకి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారంటు యూత్ కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, ప్రజాపక్షాన తన ఆవేదనను తెలియజేశారు. ధర్నా చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, శివకుమార్, అల్వాల కల్యాణ్, శ్రీనునాయక్, భార్గవ్, రాజశేఖర్, రాము, స్వామి, గురువా, జాకీర్, నాగరాజ్, గుణ, జశ్వంత్, సాయి, నిరంజన్, రుత్విక్ తదితరులుపాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారు

జడ్పీ చైర్మెన్ మల్లిపెద్ది చరచందర్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్‌కేసర్

మహిళలు అన్ని రంగాల్లో దూసుకువెళ్తున్నారని జడ్పీ చైర్మెన్ మల్లిపెద్ది చరచందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని చౌదరిగూడ గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ సభను ఏర్పాటు చేసి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆశా వర్కర్లను, ఏఎన్ఎంలను, అంగన్వాడి టీచర్లను, గ్రామపంచాయతీ మహిళా వర్గాలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు పోలీసులతో పాటు పోటీగా అన్ని రంగాలలో దూసుకువెళ్తున్నారని, వారి చట్టాన్ని చాటుకుంటున్నారని ఆయన తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ మహిళలు కార్యాలయం ముందు దాండియా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వైరు రమాదేవి, రాములు గౌడ్, వార్డు సభ్యులు స్వాతి, వాణి, స్వామి, దాస్, బూజిరెడ్డి, సుధాకర్, లక్ష్మణ్ గౌడ్, గ్రామ కార్యదర్శి గౌతమి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జీవీఆర్

నవతెలంగాణ - కూకట్‌పల్లి



కూకట్‌పల్లి డివిజన్, దయార్ గూడకు చెందిన మేకల శంకర్, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యతో కూకట్‌పల్లిలోని ఓమ్ని హాస్పిటల్‌లో చికిత్స చేయిం చుకోవడం జరిగింది. చికిత్స అనంతరం ఆయన కుమారులు మేకల నర్సింగ్ రావ్, మేకల మహేష్‌లు కూకట్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వచ్చి గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, రూ.60 వేలు మంజూరు కావడంతో, సంబంధిత చెక్కును పార్టీ కార్యాలయంలో జీవీఆర్ చేతుల మీదుగా మేకల మహేష్‌కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపదలో ఆదుకునే పేదల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.

మహిళల అభివృద్ధికి సమాజంలో మరింత మార్పులు అవసరం

నవతెలంగాణ-దుండిగల్

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల వారి అభివృద్ధికి సమాజంలో మరింత మార్పులు అవసరమని తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెంటర్ చీఫ్ ఇన్నోవేషన్ అధికారి అంత డాక్టర్ శాంత తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ మరియు ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ దినోత్సవం కళాశాలలోని వామ విమెన్ వింగ్ వివాహకులు హేమలత, స్రవంతి, చైతన్య, శిరీష, అంజనల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ మమతా రాజశేఖర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ శ్రేయరెడ్డి ముఖ్య అతిథిగా డాక్టర్ శాంత చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ తెలంగాణ స్టేట్



ఇన్నోవేషన్ సెంటర్, డాక్టర్ వై.నిర్మల రెడ్డి మండల మెడికల్ ఆఫీసర్ కుత్బుల్లాపూర్ పాల్గొని మొదట జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ శాంతా మాట్లాడుతూ ఈ రోజున మహిళల హక్కులు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష- లింగ సమానత్వంపై చర్చలు, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు మొదలైన అనేక అంశాలపై సమాజం దృష్టికి తీసుకురావడానికి ఇది ఒక సందర్భం వచ్చిందని అన్నారు. మహిళల యొక్క అభివృద్ధికి సమాజంలో ఎన్నో మార్పులు అవసరమని సమాజంలో మహిళలు ఎప్పుడైతే గౌరవించబడతారో అప్పుడే మహిళల యొక్క నిజమైన అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ శ్రేయ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉన్నదని, తన యొక్క మహిళా ఔత్సాహిక అభివృద్ధి కొరకు కృషి చేసినటు వంటి తన కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోజుల్లో మహిళలు ప్రముఖంగా అభివృద్ధి చెందాలంటే కుటుంబం యొక్క సహకారం ఎంతో అవసరమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంతోష్‌నగర్

నవసమాజంలో అభివృద్ధి ఉజ్వల భవిష్యత్తు మహిళలతోనే అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశ ప్రగతి తోడ్పడుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్ పేర్కొన్నారు. మలకపేట నియోజకవర్గం పరిధిలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే, మాత రమాబాయి, షేక్ ఫాతిమా చిత్రపటాలకు పూలుమాల వేసి ఘన నివాళులర్పించారు. మహిళామణులకు అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మెమెంటో అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిల్ల దయానంద్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళా నాయకురాలు శీలం అనితా రెడ్డి, శైలజ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి అలుగుల రమేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి, మలక్‌పేట్ నియోజకవర్గ అధ్యక్షులు ఆడపు లక్ష్మణ్, స్థానిక మహిళ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగంచేసుకోవాలి

నవతెలంగాణ-హస్తినాపురం

బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో గల వైదేహినగర్ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో సాయిస్థలి సేవాట్రస్టు మరియు వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఓజోన్ హాస్పిటల్స్ మేనేజర్ గణేష్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని, డాక్టర్ నాగరమ్య మరియు డెంటల్ డాక్టర్ కీర్తిలు సుమారుగా 75 మందితో పాటు పలువురు జీహెచ్.ఎం.సి కార్మికులకు ఉచితంగా పలు రకాల వైద్య పరీక్షలు చేసి సేవలను అందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబుతో పాటు అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్, నాగరాజ్ మరియు సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్, రాములు పాల్గొన్నారు.

ఉషోదయ కిరాణా స్టోర్‌ను ప్రారంభించిన శంభీపుర్ క్రిష్ణ

నవ తెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ ప్రణీత్ లీఫ్‌లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన ఉషోదయ కిరాణా స్టోర్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, సభ్యులు అశోక్, మధు, కృష్ణమూర్తి, శ్రీను, రవి కిరణ్, జనార్ధన్, బాషా, షాప్ నిర్వాహకులు కిషన్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ప్రత్యేకం

మలక్‌పేట ట్రాఫిక్ సీఐ జోస్న



నవతెలంగాణ-సంతోష్‌నగర్

నేటి సమాజంలో స్త్రీ, పురుష బేధంలేదు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, నేటి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ప్రత్యేకమని మలక్‌పేట ట్రాఫిక్ సీఐ జోస్న అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం గర్వకారణం, నేటి సమాజంలో బాల బాలికల మధ్య వ్యత్యాసం లేకుండా ఉండాలన్నారు. బాలికల పట్ల వివక్ష అనేక బాధ్యతలతో సతమతమవుతుంటారన్నారు. తనకంటూ కొంత సమయం కేటాయించుకోవడం వలన వారిలోని ప్రతిభ నైపుణ్యం బయటపడుతుందన్నారు. విద్యార్థులు, మహిళలు సమస్యలను ఎదుర్కోవడానికి కావలసిన ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి సర్వతోముఖ అభివృద్ధికి వారి వికాసానికి హైదరాబాద్ నగరం అనుకూలమైనదన్నారు. ఈ నగరంలో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు హైదరాబాద్ నగరాన్ని కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టకు చెందిన వార్త జర్నలిస్టు టాటా ఫోటో స్టూడియో నిర్వాహకులు విఠల్‌గౌడ్ భార్య లూధియా క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ వారికి అండగా నిలిచారు. మానవతాదృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే తన తరపున తక్షణ సహాయం కింద రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పంపించి విఠల్ గౌడ్‌కు ఆయన నివాసం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే, ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్, వార్త జోన్ ఇన్చార్జి ఎం. నాగేంద్ర చారి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రుద్ర అశోక్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, ఎత్తరి మారయ్య, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీనివాస్, వివేక్, హనుమంత్, బండ మహేందర్, శశిధర్, నర్సింగ్ రావు, రత్నేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జంట నగరాల్లో ప్రాంతాల వారీగా స్త్రీ వేష భాషలు

నవతెలంగాణ-కల్చరల్

జంటనగరాల్లో పాత బస్తీలో, చిక్కడపల్లి, విద్యానగర్, ప్రాంతాల్లో, మాదాపూర్, హైటెక్ సిటీ ,జూబ్లీహిల్స్ వంటి ప్రదేశాల్లో మహిళల వేష భాషల్లో ఎంతో వ్యత్యాసం ఉంటుందని, స్త్రీ స్వేచ్ఛ మితం అతి రెండూ అనార్థమేనని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై జీ.వీ.ఆర్ కల్చరల్ ఫౌండషన్ నిర్వహణలో నవరత్న మహిళా పురస్కార ప్రదానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ప్రపంచం వెంకట రెడ్డి స్వాగతం పలికిన సభకు కళా పోషకుడు చిల్ల రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించగా, సి.రామకృష్ణ, దామరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవ రత్న పురాస్కర గ్రహీతలలో లలితా దేవి, విజయ లక్ష్మి, అక్కినేని ఉమ, అల్పన, శివ పార్వతి, సరళ, భరత లక్ష్మి,నిర్మల విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

